RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 283 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

గురువారం 23, ఫిబ్రవరి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

**భావసారూప్య పార్టీలతో కలిసి ముందుకు వెళతాం**

**కాంగ్రెస్ అధికారంలోకి రాకుంటే రాజ్యాంగం మంటగలుస్తుంది**

**నాగాలాండ్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి22(ప్రజామంటలు):** రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని బీజేపీని ఇంటికి సాగనంపాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పిలుపునిచ్చారు. బీజేపీని గద్దె దింపుతామని, ప్రతిపక్ష కూటమికి కాంగ్రెస్

మిగతా... 2లో



### తెలంగాణలోనే అతిపెద్ద పారిశ్రామిక సమూహం

# చందన్‌వెల్లి

- చందన్‌వెల్లిలో వెల్ స్పన్ టెక్స్‌టైల్ యూనిట్
- మైక్రోసాఫ్ట్, అమెజాన్, కిటెక్స్ తదితర కంపెనీల రాక
- పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధికి కృషి
- ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- మంత్రి కెటిఆర్ హామీ



**రంగారెడ్డి,ఫిబ్రవరి22(ప్రజామంటలు):** రంగారెడ్డి జిల్లా చందన్‌వెల్లిలో వెల్ స్పన్ టెక్స్‌టైల్ యూనిట్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రారంభించారు. ఐదేళ్ల కిందట చందన్‌వెల్లి, సీతారాంపూర్‌లో ఎక్కడ వెతికినా ఒక్క పరిశ్రమ లేని పరిస్థితి ఉండేదని, అలాంటి చందన్ వెల్లిలో వెల్‌స్పన్ యాంకర్‌గా వచ్చిన తర్వాత మైక్రోసాఫ్ట్, అమెజాన్, కిటెక్స్ తదితర చాలా కంపెనీలు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో

మిగతా... 2లో



## అసోం గవర్నర్‌గా గులాబ్‌చంద్ కటారియా ప్రమాణం

**గౌహతి,ఫిబ్రవరి22(ప్రజామంటలు):** అసోం రాష్ట్ర నూతన గవర్నర్‌గా గులాబ్‌చంద్ కటారియా ప్రమాణస్వీకారం చేశారు. ఇప్పటివరకు అసోం గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించిన ప్రొఫెసర్ జగదీశ్ ముఖి పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో గులాబ్‌చంద్ కటా రియాను గవర్నర్‌గా నియమించారు. గువాహటి హైకోర్టు చీఫ్ జస్టిస్ సందీప్ మెహతా ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. గువాహటి లోని శ్రీమంత శంకర్‌దేవ కళాక్షేత్రంలో జరిగిన కార్య క్రమంలో కటారియా ప్రమాణస్వీకారం జరిగింది. గులాబ్‌చంద్ కటారియా రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌కు చెందిన రాజకీయ నాయకుడు. గతంలో ఆయన రాజ స్థాన్ హోంమంత్రిగా పనిచేశారు. ఇప్పుడు గవర్నర్‌గా నియమితులయ్యే వరకు కూడా ఆయన రాజస్థాన్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు.

## విప్రో సగం జీతం ఆఫర్

**మండిపడ్డ ఉద్యోగుల సంఘం నేత**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి22(ప్రజామంటలు):** ప్రముఖ ఐటీ సంస్థ విప్రో ఫ్రెషర్స్‌కు జీతం సగం తగ్గించుకోవాలని ఇచ్చిన సలహాపై ఐటీ ఉద్యోగుల సంఘం నైట్స్ మండిపడుతోంది. మొదట ఆఫర్ చేసిన జీతంలో సగానికి

మిగతా... 2లో

# పరిగెడితే... ప్రమాదమే..!

ఏదైనా ఘటన జరిగినప్పుడు హడావిడి చేయడం..తరవాత మిన్న కుండడం ప్రభుత్వాలకు పరిపాటిగా మారింది. అగ్రిప్రమాదాలు, బస్సుల ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు, కాలువల్లో కొట్టుకు పోవడం, వీధికుక్కల బారిన పడడం వంటి అనకానేక ప్రమాదాల సందర్బంగా జరుగుతున్న తీరు ఇందుకు నిదర్శనంగా చూడాలి. ప్రమాదాలు జరగ్గానే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పడం, మళ్లీ మరచి పోవడం.. జరుగుతోంది. యథారాజా తథా ప్రజ అన్న చందంగా అధికారుల తీరు ఉంటోంది. అధికారులు అప్పటికప్పుడు హడావిడి చేయడం తప్ప మరోటి కానరావడం లేదు.



- వీధికుక్కలకు తోడు పెంపుడు కుక్కలు
- పదిలక్షల వరకు కుక్కలు ఉంటాయన్న అంచనా
- రోడ్లపైనే పెంపుడు కుక్కల మలమూత్రాలు
- కుక్కల పెంటతో పారిశుధ్య కార్మికులకు ఇబ్బంది
- పిల్లలు,మహిళలు, వృద్దులు స్వేచ్ఛగా వెళ్లలేని పరిస్థితి
- వీధికుక్కల కోసం శివారుల్లో ఆవాసాలు ఏర్పాటు చేయాలి
- చర్యలు తీసుకోవాలన్న హైదరాబాద్ డెవలప్‌మెంట్ కమిటీ

**హైదరాబాద్,ఫిబ్రవరి22(ప్రజామంటలు):** ఏదైనా ఘటన జరిగినప్పుడు హడావిడి చేయడం..తరవాత మిన్న కుండడం ప్రభుత్వాలకు పరిపాటిగా మారింది. అగ్రిప్రమాదాలు, బస్సుల ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు, కాలువల్లో కొట్టుకు పోవడం, వీధికుక్కల బారిన పడడం వంటి అనకానేక ప్రమాదాల సందర్బంగా జరుగుతున్న తీరు ఇందుకు నిదర్శనంగా చూడాలి. ప్రమాదాలు జరగ్గానే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పడం, మళ్లీ మరచి పోవడం..జరుగుతోంది. యథారాజా తథా ప్రజ అన్న చందంగా అధికారుల తీరు ఉంటోంది. అధికారులు అప్పటికప్పుడు హడావిడి చేయడం తప్ప మరోటి కానరావడం లేదు. ఎపిలో గ్యాస్ లీక్ ప్రమాదాలు కూడా ఈ కోవలోకే వస్తాయి. మొన్నటికి మొన్న సికింద్రాబాద్‌లో డక్కన్ స్టోర్‌లో అగ్ని ప్రమాదం తరవాత అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో హైదరాబాద్ నగరంలో కుక్కల గుంపు ఒకటి బాలుడిని పొట్టనపెట్టుకున్న తీరు దారుణం. ఇది కేవలం అధికారుల నిర్లక్ష్యం తప్ప మరోటి కాదు. ఇదిలావుంటే నగరంలో దాదాపు 4 లక్షల 61 వేల కుక్కలు ఉన్నాయని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అయితే

మిగతా... 2లో

## నగరంలో ఆగని కుక్కల దాడి

**చైతన్యపురిలో మరో బాలుడిపై కుక్కల దాడి**

**హైదరాబాద్,ఫిబ్రవరి22(ప్రజామంటలు) :** నగ రంలో వీధి కుక్కలు బీభత్సం సృష్టిస్తూనే ఉన్నాయి. అంబర్‌పేట ఘటన మరవక ముందే బుధవారం మరో ఘటన చోటు చేసుకుంది. చైతన్యపురి ప్రాంతంలో ఇంటి ముందు ఆడుకుంటున్న కొందరు పిల్లలపై కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో రిషి అనే నాలుగేండ్ల బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన కుటుంబసభ్యులు బాలుడిని వెంటనే స్థాని కంగా ఉన్న ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

మిగతా... 2లో

## కుక్కల దాడిని.. సారీతో సరిపెడతారా..

**బాలుడి కుటుంబానికి పరిహారం చెల్లించరా**

**బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేల దోపిడీలో పెద్దలకు వాటా**

**ప్రభుత్వ తీరుపై మండిపడ్డ రేవంత్ రెడ్డి**

**వరంగల్,ఫిబ్రవరి22(ప్రజామంటలు):** కుక్క కరిచి బాలుడు చనిపోతే.. ఆ కుటుంబానికి నష్ట పరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం కేవలం సారీ చెప్పి చేతులు దులుపుకుందని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. కనీస సానుభూతి చూపని రాక్షస ప్రభుత్వం ఇది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ పూర్తిగా విఫలమయ్యారన్న రేవంత్.. ఐదేళ్ల

మిగతా... 2లో



## బెదిరింపు కాల్స్‌పై చర్య తీసుకోండి

**డిజిపికి ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ**

**హైదరాబాద్,ఫిబ్రవరి22(ప్రజామంటలు):** తనకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయంటూగోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్‌కు లేఖ రాశారు. ఇప్పటివరకూ తనకు ఏయే నెంబర్ల నుంచి కాల్స్ వచ్చాయో.. ఆ లిస్ట్ ను డీజీపీకి రాసిన లేఖలో వివరిం చారు.



తనను చంపుతామంటూ బెదిరింపు కాల్స్ వస్తున్నాయని ఇప్పటికే ఎమ్మెల్యే రాజాసింగ్ ట్విట్టర్‌లో ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. 'నన్ను చంపుతామంటూ బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. పాకిస్తాన్‌కు చెందిన ఒక మొబైల్ వాట్సాప్ కాల్ ద్వారా చంపుతామంటున్నారు. తమ స్లీపర్ సెల్స్ యాక్టివ్‌గా ఉన్నాయన్నారు. ప్రతిరోజు ఇలాంటి బెదిరింపు కాల్స్ వస్తూనే..

మిగతా... 2లో

# బెంగళూరులో జి-20 సన్నాహక సదస్సు

**ప్రపంచ ఆర్థిక చర్చకు వేదికవుతుంది : సమావేశ ప్రారంభంలో కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్**



**బెంగళూరు,ఫిబ్రవరి22(ప్రజామంటలు):** జీ20 ప్రక్రియలో ఫైనాన్స్ ట్రాక్ ప్రధానాంశంగా ఉందని, ప్రపంచ ఆర్థిక చర్చ, విధాన సమన్వయా నికి సమర్థవంతమైన వేదికను అందిస్తుందని కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. ఫైనాన్స్ ట్రాక్‌లోని ప్రధాన వర్క్ స్ట్రీమ్‌లు ప్రపంచ ఆర్థిక దృక్పథం, నష్టాలు, అభివృద్ధి, అండ్ గ్లోబల్ ఫైనాన్షియల్ సేఫ్టీ నెట్‌తో సహా అంతర్జాతీయ ఆర్థిక నిర్మాణం, ఆర్థిక చేరికలు, ఇతర ఆర్థిక రంగ సమస్యలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఫైనాన్సింగ్, స్థిరమైన ఫైనాన్స్, గ్లోబల్ హెల్త్ ఫైనాన్సింగ్, అంతర్జాతీయ పన్నులు తదితర అంశాల గురించి చర్చించనున్నట్లు తెలిపారు. భారత్.. జీ-20 అధ్యక్ష దేశంగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి సన్నాహక సదస్సులతో పాటు, పలు కార్యక్రమాలను చేపడుతోంది. బెంగళూరులో సమా వేశాన్ని కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ ప్రారంభించారు. ప్రారంభ సెషన్‌లో అనురాగ్ ఠాకూర్ ప్రసంగిస్తూ.. ప్రపంచంలోని కీలక దేశాల అధ్యక్షులు, ప్రధానమంత్రులు, ప్రతినిధులు పాల్గొనే జీ20 సదస్సును విజయవంతం చేసేందుకు భారత ప్రభుత్వం దేశంలోని ప్రధాన నగరాలు, పట్టణాల్లో సన్నాహక సదస్సులు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో ప్రతిష్టాత్మక జీ-20 సన్నా హక సదస్సుకు బెంగళూరు మరోసారి వేదికైంది. జీ20 ఇండియన్ ప్రెసిడెన్సీ సన్నాహక సదస్సులో భాగంగా ఉ20 ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల సమావేశం 2023 ఫిబ్రవరి 24-25 తేదీలలో కర్ణాటకలోని బెంగళూరులో జరగనుంది. ఈ జి20 సన్నాహక సమావేశానికి ముందు రెండవ ఉ20 ఫైనాన్స్, సెంట్రల్ బ్యాంక్ డిప్యూటీస్ సమావేశం అజయ్ సేథ్, డిప్యూటీ గవర్నర్ డాక్టర్ మైఖేల్ డి.పాత్ర సారథ్యంలో బుధవారం ప్రారంభమైంది.



## సంక్షేమంలో నంబర్ వన్ తెలంగాణ


**ఐటి పెట్టుబడుల వెల్లువలో కెసిఆర్ కృషి**

**మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి**

**నల్లగొండ,ఫిబ్రవరి22(ప్రజామంటలు):** దేశంలో, ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో అమలవుతున్నాయని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి వెల్లడించారు. వ్యవసాయ రంగానికి తెలంగాణ ప్రభుత్వం మాత్రమే అత్యంత ప్రాధాన్యమిస్తుందని పేర్కొన్నారు. దేశంలోని యావత్

మిగతా... 2లో

### ప్రజానాడి





## ఇప్పటి వరకు పెళ్లి ఎందుకు చేసుకోలేదో..!

**అయితే..పిల్లలు కావాలన్న ఆసక్తి మాత్రం ఉంది**

**ఇటాలియన్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాహుల్**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి22(ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత, గాంధీ-నెహ్రూ ఫ్యామిలీ వారసుడు రాహుల్ గాంధీ వయస్సు ఇప్పుడు 52 ఏళ్లు. ఇన్నేళ్లు గడిచినా ఆయన పెళ్లిపై ఎలాంటి స్పందనా లేదు. అయితే, తాజాగా పెళ్లి, పిల్లల అంశంపై రాహుల్ గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర నిర్వహించిన రాహుల్‌ను ఇటలీకి చెందిన మీడియా ఇంటర్వ్యూ చేసింది. ఈ ఇంటర్వ్యూలో చాలాఆసక్తికర అంశాలను రాహుల్ గాంధీ ప్రస్తావించారు. దివంగత మాజీ ప్రధాని, తన నానమ్మ ఇందిరాగాంధీకి తానంటే ఎంతో ఇష్టమని చెప్పుకొచ్చారు.



మిగతా... 2లో



## ఢిల్లీ మేయర్‌గా షెల్లీ ఒబెరాయ్ ఎంపిక

**సుప్రీం ఆదేశాలతో ఎన్నిక నిర్వహణ**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి22(ప్రజామంటలు):** ఢిల్లీ మేయర్ పీఠం ఆప్‌కే దక్కింది. బీజేపీపై చేపట్టిన ఆమ్ ఆద్మీ పోరాటం ఫలిం చింది. బుధవారం జరిగిన పోలింగ్‌లో ఢిల్లీ మేయర్‌గా ఆప్ అభ్యర్థి షెల్లీ ఒబె రాయ్ గెలుపొందారు. ఢిల్లీ మున్సిపల్ హౌజ్‌లో జరిగిన సమావేశంలో .. బీజేపీకి 116 ఓట్లు పోలవ్వగా.. ఆప్‌కు 150 ఓట్లు పడ్డాయి. మేయర్‌గా ఎన్నికైన షెల్లీ ఒబెరాయ్‌కు డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా కంగ్రాట్స్ తెలిపారు. ట్విట్ట ర్‌లో ఆయన విషెస్ పోస్టు చేశారు. మేయర్ ఎన్నిక

మిగతా... 2లో



## వీధి రౌడీల్లా బిఆర్‌ఎస్ నేతలు

**మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్**

**హైదరాబాద్,ఫిబ్రవరి22(ప్రజామంటలు):** రాష్ట్రంలో రోజు రోజుకి బీఆర్‌ఎస్ నేతల అరాచకాలు పెరిగిపోతున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. బీజేపీ నేత మురళీగౌడ్ కుటుంబసభ్యులను బండి సంజయ్ పరామర్శించారు. రెండు రోజుల క్రితం మురళీగౌడ్ ఇంటి పై ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అనుచరులు

మిగతా... 2లో

## బెదిరింపు కాల్స్‌పై చర్య తీసుకోండి

**మొదటి పేజీ తరువాయి..**
ఉన్నాయి' అని ఎమ్మెల్యే రాజాసింగ్ ట్వీట్ చేశారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, తెలంగాణ డీజీపీ, హైదరాబాద్ సీపీలను రాజాసింగ్ తన ట్వీట్‌కు ట్యాగ్ చేశారు. మరోవైపు.. ఈ మధ్యే ఎమ్మెల్యే రాజాసింగ్ కు ప్రమాదం తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న బు÷-లలెట్ ప్రూఫ్ వెహికిల్ టైర్ ఊడిపోయింది. రాజాసింగ్ అసెంబ్లీ సమావేశాలకు హాజరై ఇంటికి వెళ్తుండగా ధూల్ పేట ఎక్సైజ్ ఆఫీస్ ముందు బుల్లెట్ ప్రూఫ్ వాహనం టైర్ ఊడిపోయింది. స్పీడ్ తక్కువగా ఉండటంతో ఎవరికీ ఏమీ కాలేదు. ఇప్పటికే చాలాసార్లు రాజాసింగ్ వెహికిల్ నడిరోడ్డుపై ఆగిపోయింది. బుల్లెట్ ప్రూఫ్ వెహికిల్ మార్చాలని గత కొంతకాలంగా ప్రభుత్వానికి మొరపెట్టు కున్నా తన భద్రతను ప్రభుత్వం గాలికొదిలేసిందని రాజాసింగ్ చాలాసార్లు ఆరోపించారు.

## సంక్షేమంలో నంబర్ వన్ తెలంగాణ

**మొదటి పేజీ తరువాయి..**
రైతాంగం కూడా కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటుందని అన్నారు. శాంతి భద్రత పరిరక్షణలోనూ తెలంగాణ దేశంలో మొదటి స్థానంలో ఉందని అన్నారు. హైదరాబాదుకు పరిశ్రమలు, ఐటీ, కంపెనీలు రావడానికి మంత్రి కేటీఆర్ కృషి అభినందనీయమని వివరించారు. తెలంగాణలో పెట్టుబడులు, పరిశ్రమలు పెట్టడానికి జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఉత్సాహం చూపుతున్నాయని వెల్లడించారు. రాష్ట్రంలోని కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ వ్యవస్థను భ్రష్టుపట్టించే విధంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. సూర్యాపేట జిల్లా కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎదుటి వారిపై కేవలం విమర్శలు చేయడం, తిట్టడం ద్వారా గొప్పదనం వస్తుందని భావిస్తున్నాయని, ఇది సరైనది కాదని అభిప్రాయపడ్డారు. సమావేశంలో కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్,మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ మేయర్‌గా షెల్లీ ఒబెరాయ్ ఎంపిక

**మొదటి పేజీ తరువాయి..**
విషయంలో ఇప్పటికే మూడుసార్లు మున్సిపల్ సమావేశం వాయిదా పడిన విషయం తెలిసిందే. ఆప్, బీజేపీ మధ్య వాగ్వాదం వల్ల .. మేయర్ ఎన్నిక రసవత్తరంగా మారింది. అయితే ఇవాళ నాలుగోసారి సమావేశమైన ఎంసీడీ.. చివరకు పోలింగ్ నిర్వహించింది. బీజేపీ ఎంపీ మీనాక్షి లేఖి, హన్సరాజ్‌లు తొలుత ఓటేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మేయర్ ఎన్నికను నిర్వహించారు. ఎంపీల తర్వాత కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు ఓటు వేశారు. ముందుగా లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు ఓటేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ తరపున షెల్లీ ఒబ్రాయ్, ఆశూ థాకూర్‌లు ఆప్ మేయర్ అభ్యర్థులుగా పోటీపడ్డారు. ఇక బీజేపీ తరపున రేఖా గుప్తా పోటీలో నిలిచారు. నామినేటెడ్ సభ్యులు ఓటు వేయరాదు అని షెల్లీ ఒబ్రాయ్ సుప్రీంలో కేసు వేసిన విషయం తెలిసిందే. నామినేటెడ్ సభ్యులకు ఓటు హక్కు లేదని సీజేఐ డీవై చంద్రచూడ్ తన ఆదేశాల్లో స్పష్టంగా పేర్కొన్నారు. 250 వార్డులు ఉన్న ఢిల్లీ మున్సిపాల్టీలో .. ఆమ్ ఆద్మీ పార్టీ 134 సీట్లు గెలిచింది. బీజేపీ 113 సీట్లు కైవసం చేసుకున్నది. దాదాపు 15 ఏళ్ల తర్వాత ఢిల్లీ మున్సిపాల్టీలో బీజేపీ పట్టుకోల్పోయింది.

## ఇప్పటి వరకు పెళ్లి ఎందుకు చేసుకోలేదో..!

**మొదటి పేజీ తరువాయి..**
ఇక ఇటలీలోని అమ్మమ్మ పావ్‌లామాయినోకు తన సోదరి ప్రియాంక గాంధీ అంటే ప్రాణమని చెప్పుకొచ్చారు. ఇక తన పెళ్లి విషయాన్ని ప్రస్తావించగా ఇంట్రస్టింగ్ ఆన్సర్ ఇచ్చారు. 'పెళ్లి ఎందుకు చేసుకోలేదో నాకే తెలియదు. ఆ విషయం నాకే విచిత్రంగా ఉంటుంది. పిల్లలు కావాలని ఉంది. కానీ, చాలా పనులు చేయాల్సి ఉంది.' అని రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో పెద్దగా పెరిగి గడ్డం గురించి ప్రస్తావించగా.. గడ్డం తీసే సమయం వచ్చినట్లుందని సమాధానం ఇచ్చారు. వాస్తవానికి భారత్ జోడో యాత్ర పూర్తయ్యే వరకు గడ్డం గీసుకోవద్దని నిర్ణయించుకున్నానని, ఇప్పుడు ఆ గడ్డాన్ని ఉంచాలా? తీసేయాలా? అనేది డిసైడ్ చేసుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. ఇటాలియన్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పెళ్లిపై ఇలా పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు ఇప్పటి వరకు పెళ్లి ఎందుకు కాలేదో తెలియదని కానీ..పిల్లలు కావాలనుందని వ్యాఖ్యానించారు. ఇంటర్వ్యూలో ఇంత వరకు మీరు ఎందుకు పెళ్లి చేసుకోలేదని రాహుల్ ను అడిగితే..' ఆశ్చర్యంగా ఉంది. పెళ్లి ఎందుకు చేసుకోలేదో నాకు కూడా అర్థం కావడం లేదు. చాలా పనులు చేయాల్సి ఉంది. కానీ నాకు పిల్లలు కావాలని ఉంది.' అని వ్యాఖ్యా నించారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు 3,500 కిలోమీటర్ల భారత్ జోడో యాత్ర అనుభవాలను కూడా రాహుల్ ఈ ఇంటర్వ్యూలో వెల్లడించారు.

## విప్రో సగం జీతం ఆఫర్

**మొదటి పేజీ తరువాయి..**
పని చేయాలని కోరింది. విప్రో ఇచ్చిన సగం జీతం ఆఫర్‌పై నైట్స్ ఆగ్రహం వ్యక్తం చేసింది. విప్రో తీసుకున్న ఈ నిర్ణయం అన్యాయ మని.. ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని పేర్కొంది. ఈ నిర్ణయంపై మరోసారి పునరాలోచించాలని సూచించింది. విప్రో తీసుకున్న ఈ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. వేతనాన్ని సగానికి తగ్గించు కోమని చెప్పడం అనైతికం. ఆర్థిక కష్టాల భారాన్ని ఉద్యోగులపై మోపుతారా..? ఈ నిర్ణయంపై కంపెనీ పునరాలోచన చేయాలి' అని నైట్స్ అధ్యక్షుడు హర్ప్రీత్ సింగ్ సలౌజా అన్నారు. తమ సభ్యుల హక్కులకు భంగం వాటిల్లితే చూస్తూ ఊరుకోబోమన్నారు. విప్రో.. 2022-23 వెలాసిటీ గ్రాడ్యుయేషన్ కేటగిరీలో శిక్షణ పూర్తిచేసుకున్న ఫ్రెషర్లకు గతంలో రూ. 6.5 లక్షల వేతన ప్యాకేజీని ఆఫర్ చేసింది. శిక్షణ విజయవంతంగా పూర్తయిన వారిని 2023 మార్చి నుంచి రోల్స్‌లోకి తీసుకునే పక్రియ ప్రారంభించనుంది. అయితే వేతన ప్యాకేజీని మాత్రం రూ. 6.50 లక్షల నుంచి రూ. 3.5 లక్షలకు తగ్గించు కుని విధుల్లో చేరాల్సిందిగా వాళ్లను కోరింది.

ఈ మేరకు ఈ మెయిల్ ద్వారా తెలియజేసినట్లు ఓ ఆంగ్ల వెబ్‌సైట్ తెలిపింది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో తమ వ్యాపార అవసరాలకు తగినట్టుగా నియామకాల్లో సర్దుబాట్లు చేసుకుంటున్నట్టు ఆ మెయిల్‌లో విప్రో పేర్కొంది. ఈ ఆఫర్‌కు అంగీకరించి వెంటనే విధుల్లో చేరాలని, దీనికి ఓకే అంటే గత ఆఫర్ రద్దవుతుందని తెలిపింది. కాగా, శిక్షణ సమయంలోనే పనితీరు సరిగా లేదంటూ 425 మందిని విప్రో ఇంటికి పంపిన విషయం తెలిసిందే.

## వీధి రౌడీల్లా బిఆర్ఎస్ నేతలు

**మొదటి పేజీ తరువాయి..**
దాడికి పాల్పడ్డారు. రాష్ట్రంలో కుక్కలేమో చిన్న పిల్లల్ని చంపుతుంటే.. బీఆర్ఎస్ వాళ్లేమో మనుషులను చంపుతున్నారని బండి సంజయ్ ఆరోపించారు. ఎదుటివారిపై దాడులు ఏ పార్టీ వాళ్లు చేసినా అది తప్పే అవుతుందన్నారు.

మురళీగౌడ్ కుటుంబసభ్యులకు ఏమైనా అయితే బాధ్యులెవరని ప్రశ్నించారు. దాడులు జరుగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు చేస్తున్న దాడులను ఆపడంలో విఫలమైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## అద్భుత ప్రగతిలో దూసుకెళ్తున్న తెలంగాణ

### వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి,ఫిబ్రవరి22(ప్రజామంటలు):** ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపు కారణంగా తెలంగాణ అద్భుత ప్రగతిని సాధిస్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి వెల్లడించారు. వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో గొర్రెలకు నట్టల నివారణ మందులను మంత్రి పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మంచినీటి చేపల ఉత్పత్తిలో ప్రపంచంలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు. వ్యవసాయం తర్వాత గొర్రెలు, పశువుల పెంపకానికే ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు. మాంసం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ టాప్‌లో ఉందని స్పష్టం చేశారు. గొల్ల, కురుమల ఆర్థిక బలోపేతానికి సబ్సిడీ గొర్రెల పంపిణీని చేపట్టాలని అధికారులకు సూచించారు.నల్లజాతి పొట్టేళ్ల పెంపకంపై దృష్టిసారించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు గొర్రెల పంపిణీకి రూ. 12 వేల కోట్లు ఖర్చు చేయగా ఏడు లక్షల మంది గొల్ల, కురుమల కుటుంబాలకు లబ్ది చేకూరిందని అన్నారు. 50 ఏళ్లు నిండిన గొల్ల, కురుమలకు ఫించన్లు, ప్రమాదవశాత్తు గాయపడితే పరిహారం అందించే యోచనలో ప్రభుత్వం ఉందన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనల మూలంగా కేవలం 9 ఏళ్లలో అభివృద్ధి, ఆరోగ్యం, విద్య సూచీలలో జాతీయ స్థాయిలో తెలంగాణ అగ్రస్థానంలో ఉన్నదని పేర్కొన్నారు.

అనంతరం వనపర్తి మండలం మెంటెపల్లి గ్రామంలో రామాలయంలో నిర్మిస్తున్న ధ్వజ స్థంభం, విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో మంత్రి నిరంజన్ రెడ్డి, సతీమణి సింగిరెడ్డి వాసంతి తదితరులు పాల్గొన్నారు. పెబ్బేరుకు చెందిన వివిధ పార్టీల నాయకులు బుధవారం మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. 5 వ వార్డు కౌన్సిలర్ గోపి బాబుతో పాటు మరో 150 మంది పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఖిల్లాఘణపురం మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు యాదగిరి, వెంకటేశ్, చెన్నయ్య, యాదయ్య తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.





## చురకుగా బిఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయ నిర్మాణం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి22(ప్రజామంటలు):** ఢిల్లీలో బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి.

నిర్మాణ పనులను పరిశీలించేందుకు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లారు. పనుల పురోగతిపై ఆర్కిటెక్ట్, వర్క్ ఏజెన్సీతో సమీక్ష నిర్వహించారు. అధినేత కేసీఆర్ విధించిన నిర్ణీత గడువులోగా నిర్మాణం పూర్తి చేయాలని నిర్మాణ సంస్థ ప్రతినిధులను మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆదేశించారు.

## పరిగెడితే... ప్రమాదమే..!



**మొదటి పేజీ తరువాయి..**
వీటికి తోడు పెంచుకుంటున్న కుక్కలు కూడా మరో ఐదు లక్షలు ఒక్క గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఉంటాయని తెలుస్తోంది. ఇందులో జర్మన్ షెఫర్డ్, డాబర్మెన్ లాంటిలాంటి భయంకరమైన కుక్కులు కూడా ఉన్నాయి. ఈ కుక్కలన్నీ వీధుల్లో తిరుగుతూ..సామాన్య ప్రజలకు భయ భ్రాంతులను కలిగిస్తున్నాయి. అలాగే కుక్కల దాడితో ప్రమాదాలు జరుగతున్న ఘటనలు కూడా ఉన్నాయి. అధికారులు చేస్తున్న ఖర్చు వల్ల ప్రభుత్వ ఖాజానా గుల్ల అవుతోందే తప్ప లక్ష్యం నెరవేరడం లేదని హైదరాబాద్ డెవలప్‌మెంట్ కమిటీ ఛైర్మన్ కె.కాశీనాథ్ అన్నారు. అంబర్‌పేటలో బాలుడిని కుక్కలు చంపిన ఘటన ప్రభుత్వ బాధ్యారాహిత్యానికి పరాకాష్టగా చెప్పారు. గతంలో ఇలాంటి ఘటనలు ఉన్నాయన్నారు. కుక్కలు పరుగెత్తుకుని వస్తున్న సందర్భాల్లో టూవీలర్‌పై పోతూ కిందపడి దెబ్బలు తాకిన వారు, ప్రమాదాలకు గురయిన వారు అనేకులు ఉన్నారని అన్నారు. అలాగే నడకదారిలో ఇవి అడ్డగించి కరుస్తున్న కేసులు అనేకం ఉన్నాయన్నారు. పిల్లలు వీధుల్లో లేదా పార్కుల్లో స్వేచ్ఛగా ఆడుకునే పరిస్థితి నగరంలో లేదన్నారు.

మహిళలు, వృద్దులు ధైర్యంగా రోడ్డుపై అడుగు పెట్టకుండా కుక్కలు అడ్డుకుంటు న్నాయని కాశీనాథ్ అన్నారు. ఇకపోతే వీధికుక్కలకు తోడు పెంచుకుంటున్న కుక్కలు కూడా రోడ్లపైనే మలమూత్రాలు పోయడం వల్ల వీధులు ఖరాబు అవుతున్నాయని, వాటిని క్లీన్ చేయడం పారిశుద్ధ్య సిబ్బందికి కూడా సమస్యగా ఉందన్నారు. కొందరు పెద్దపెద్ద విదేశీ కుక్కలను పెంచడం వల్ల కూడా అరుపులు, భయాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. కుక్కల పెంపకందారులు నిబంధనలు పాటించకుండా రోడ్లపైనే వాటిని మలమూత్రాలకు వదిలేస్తున్నారని అన్నారు. కుక్క పెంటను ఎత్తిపోయడం అన్నది యజమానుల బాధ్యత అయినా అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. పెట్ డాగ్స్‌కు లైసెన్స్ తప్పనిసరి చేసి, నిబంధనల మేరకు పెంచుతున్నారా అన్నది కూడా చూడాలని కాశీనాథ్ కోరారు.

కుక్కల కోసం నగర శివార్లలో షెల్టర్లు ఏర్పాటు చేసి, స్టెరిలైజ్ చేయడం వల్ల మంచి ఫలితాలతో పాటు డాగ్ లవర్స్‌కు కూడా వాటిని రక్షించుకునే అవకాశం వస్తుందన్నారు. అయినతే నగరంలో ఉన్న వీధికుక్కల్లో 75 శాతం కుక్కలు అంటే 3 లక్షల20 వేల కుక్కలకు స్టెరిలైజేషన్ పూర్తి చేశామని బల్దియా వెటర్నరీ ఆఫీసర్లు చెబుతున్నారు. బల్దియాతో పాటు 5 ప్రైవేట్ ఏజన్సీలతో ఒక్కో కుక్కకు రూ. 1500 ఖర్చు చేస్తోన్నట్టు అధికారులు అంటున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 5 యానిమల్ కేర్ సెంటర్లు ఉన్నాయని తెలిపారు. ప్రతి రోజూ 200 కుక్కలకు ఆపరేషన్ చేయిస్తున్నామని వెల్లడించారు. కంప్లయింట్ వచ్చిన చోటకు వెళ్లి కుక్కను తీసుకు వచ్చి ఆపరేషన్ చేస్తున్నం చేస్తున్నామని చెప్పారు. కుక్కల కోసం ఎల్బీ నగర్‌లో ఏర్పాటు చేసిన యానిమల్ కేర్ సెంటర్ చాలా అద్భుతంగా ఉందని, అలాంటిది దేశంలోనే ఎక్కడా లేదని బల్దియా స్పష్టం చేసింది. కుక్కలకు ఆపరేషన్ చేసిన తర్వాత వాటి చెవికి ఒక మరక పెడతామని, ఆపరేషన్ పూర్తయ్యాక కుక్కలో ముందు ఉన్న ఆ కోపం, ఆవేశం ఉండవని -వెటర్నరీ అధికారులు చెబుతున్నారు. ఎండాకాలంలో చాలా కుక్కలకు చిరాకుతో దాడి చేసే అవకాశం ఉంటుందంటున్నారు.

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రోజురోజుకూ వీధి కుక్కల దాడులు పెరిగి పోతున్నాయి. హైదరాబాద్‌లో తాజాగా జరిగిన వీధి కుక్కల దాడిలో నాలుగేళ్ల బాలుడు ప్రాణాలు కోల్పోయిన ఘటన అందర్నీ కలచి వేస్తోంది. బాగ్ అంబర్‌పేటలో ఉంటున్న గంగాధర్.. కొడుకు ప్రదీప్‌ను వీధి కుక్కలు ముట్టడించి దాడి చేశారు. దీంతో బాలుడు తీవ్ర గాయాల పాలయ్యాడు. ఆ తర్వాత బాలున్ని రెండు కుక్కలు నోట కరచుకుని చెరోవైపు లాగడంతో చనిపోయాడు. దీనికి సంబంధించిన చిత్రాలు అక్కడ సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఈ ఘటనపై మంత్రి కెటిఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వీధికుక్కల బెడద నివారించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటునట్టు కేటీఆర్ తెలిపారు. అంబర్‌పేట ఘటనపై మేయర్ గద్వాల విజయలక్ష్మి వెంటనే విచారణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు.నగరంలో వీధి కుక్కలు, కోతుల సమస్యను పరిష్కరిం చేందుకు ఈనెల 23న ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## నగరంలో ఆగని కుక్కల దాడి

**మొదటి పేజీ తరువాయి..**
ఈ ఘటనపై బాలుడి తల్లి మాట్లాడుతూ.. 'నా కొడుకు కొంత మంది పిల్లలతో కలిసి ఇంటి సమీపంలో ఆడుకుంటున్నాడు. ఆ సమయంలో అక్కడికి వచ్చిన నాలుగు, ఐదు కుక్కలు పిల్లల్ని వెంబడించాయి. అనంతరం నా కుమారుడు రిషిపై దాడి చేశాయి. ఈ దాడిలో బాబుకు రక్తస్రావమైన గాయాలయ్యాయి. మేం వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించాం' అని ఆమె తెలిపారు. మరోవైపు ఈ ఘటనపై మున్సిపల్ అధికారులు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. వారు వచ్చి కుక్కల్ని తీసుకెళ్లారని.. అనంతరం వాటిని విడిచిపెట్టినట్లు చెప్పారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోనూ వీధి కుక్కలు స్వైర విహారం చేశాయి. హైదర్‌గూడ ఎర్రబోడ కాలనీలో ఐదుగురిపై దాడి చేశాయి. ముందుగా ఇంటి ముందు ఆడుకుంటున్న బాలుడిని కరిచిన పిచ్చి కుక్క.. బాలుడి చెయ్యిపట్టుకుని కొంత దూరం ఈడ్చుకెళ్లింది. కిందపడేసి తలపై, చేతులపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. బాలుడు గట్టిగా కేకలు వేయడంతో సమీపంలోని వారు వచ్చి అడ్డుకున్నారు.మరోవైపు వరుస కుక్కల దాడి ఘటనలతో నగరవాసులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇంటి నుంచి బయటకెళ్లాలంటేనే వణికిపోతున్నారు. వీధి కుక్కల బారి నుంచి తమని కాపాడాలని మున్సిపల్ అధికారులను వేడుకుంటున్నారు.

## కుక్కల దాడిని.. సారీతో సరిపెడతారా..

**మొదటి పేజీ తరువాయి..**
చిన్నారిని కుక్కలు కరిచి చంపేస్తే ప్రభుత్వం మానవత్వం లేకుండా వ్యవహరిస్తోందని విమర్శించారు. కుక్కలకు ఆకలేసిందని హైదరాబాద్ మేయర్ మాట్లాడుతున్నారని చెప్పారు. వీధి కుక్కలు మనుషులను పీక్కు తినే పరిస్థితి ఈ ప్రభుత్వంలో ఉందని మండిపడ్డారు. కుక్కలు కరిచి మనుషులు చనిపోతే.. కుక్కలకు కుటుంబ నియంత్రణ చేస్తామని మంత్రి చెబుతున్నారని కామెంట్ చేశారు. మంత్రి కేటీఆర్ భూపాలపల్లి పర్యటనకుముందే ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే భూముల ఆక్రమణలపై విచారణకు కేటీఆర్ సిద్ధమా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కేటీఆర్‌కు అందులో వాటాలు లేకుంటే, విచారణకు అదేశించాలని కోరారు. నిరూపించడానికి తమ నాయకులు సిద్ధంగా ఉన్నారన్న రేవంత్.. వరంగల్ జిల్లాను బీఆర్ఎస్ గూండాలు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. పార్టీ ఫిరాయించిన డర్టీ డజన్ ఎమ్మెల్యేలను వదిలిపెట్టేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టుల కోసం పార్టీ మారి ఎమ్మెల్యే వెంకట రమణా రెడ్డి దివాలకోరు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఇదిలావుంటే రేవంత్ పాదయాత్ర వరంగల్లో కొనసాగుతోంది. తెలంగాణ తెచ్చినోడికి రెండుసార్లు అవకాశం ఇచ్చారు... తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. వరంగల్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు దండుపాళ్యం ముఠాగా తయారై దోచుకుంటున్నారని విమర్శించారు. కబ్జారాయుళ్లుగా మారి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. 2014 నుంచి వరంగల్‌కు చంద్ర గ్రహణం పట్టిందని వ్యాఖ్యానించారు. వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు బిల్లా-రంగాలుగా మారారని విమర్శించారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యేలు కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అజాంజాహి మిల్లు భూములను ఉద్యోగులకు ఇవ్వకుండా తూర్పు ఎమ్మెల్యే కబ్జా చేశారని ఆరోపించారు.
కాకతీయ యూనివర్సిటీ, ఆర్ఈసీల ఏర్పాటుతో పాటు అన్ని విధాలా వరంగల్‌ను అభివృద్ధి చేసింది కాంగ్రెస్సేనన్నారు. తండ్రి కేసీఆర్, కొడుకు కేటీఆర్‌కు వరంగల్ మీద ప్రేమ లేదని ఇక్కడి సంపదను దోచుకునేందుకు నాటకమాడుతున్నారన్నారు. తొమ్మిదేళ్లలో కేసీఆర్ ఇచ్చిన హామీలు ఒక్కటైనా నెరవేర్చారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బెల్ట్ షాపులు పెట్టినోళ్లను బెల్టులతో కొడతామని, బొక్కలు ఇరగదీస్తామన్నారు. ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని చెప్పారు.



## కొడంచ నారసింహుడిని దర్శించుకున్న రేవంత్

**వరంగల్,ఫిబ్రవరి22(ప్రజామంటలు):** వరంగల్‌లో రేవంత్ రెడ్డి యాత్ర కొనసాగుతోంది. భూపాలపల్లి నియోజకవర్గంలో హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా రేగొండ మండలంలోని కొడవడంచ లక్ష్మీనరసింహస్వామిని రేవంత్ దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఇక్కడి ఎమ్మెల్యే భూముల ఆక్రమణలపై విచారణకు డ్రామారావు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. కేటీఆర్‌కు అందులో వాటాలు లేకుంటే.. విచారణకు ఆదేశించాలన్నారు. నిరూపించడానికి తమ నాయకులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వరంగల్ జిల్లాను బీఆర్ఎస్గూండాలు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. పార్టీ ఫిరాయించిన డర్టీ డజన్ ఎమ్మెల్యేలను వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. కాంట్రాక్టుల కోసం పార్టీ మారిన ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి దివాలాకోరు రాజకీయాలు చేస్తున్నారంటూ రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

(మొదటి పేజీ తరువాయి)

నేతృత్వం వహిస్తుందన్నారు. ఇందుకోసం భావసారూప్యత కలిగిన అన్ని పార్టీలతోనూ 137 ఏళ్ల కాంగ్రెస్ చర్చిస్తుందని నాగాలాండ్‌లో జరిగిన ఎన్నికల సభలో ప్రకటించారు. 2024లో కాంగ్రెస్ కూటమి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ సారథ్యం వహిస్తుందని చెప్పారు. ఇతర పార్టీలతో కూడా ఈ దిశగా చర్చలు సాగిస్తున్నామని, కాంగ్రెస్ అధికారంలోకి రాకుంటే ప్రజాస్వామ్యం, రాజ్యాంగం అనేవి ఉండవని అన్నారు. ప్రతి పార్టీతో తమ అభిప్రాయాలను పంచుకుంటామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి మెజారిటీ రాదని జోస్యం చెప్పారు. అన్ని పార్టీలను కలుపుకొని తాము మెజారిటీ సాధిస్తామన్నారు. ప్రతిపక్షాలు ఐక్యంగా ఉంటే మోదీ ప్రభుత్వాన్ని వంద శాతం ఓడించవచ్చని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. మరోవైపు బీజేపీని వంద సీట్లకు పరిమితం చేయొచ్చని బీహార్ సీఎం, జేడియూఅధినేత నితీశ్ కుమార్ రెండ్రోజుల క్రితమే చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు వారితో జట్టు కట్టిన నాయకులు ఎలాంటి ప్రకటనలు చేసినా వాస్తవ దృశ్యం వారు చెప్పినంత సులభంగా ఏమీ లేదు. నరేంద్ర మోదీ నేతృత్వంలో 2014, 2019లో రెండు సార్లు సొంతంగా అధికారంలోకి వచ్చిన బీజేపీ ముచ్చటగా మూడోసారి వచ్చేందుకు అన్ని వ్యూహాలు రచిస్తోంది. బీజేపీ, ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో తిరిగి అధికారంలోకి వచ్చేలా చూసుకోవడంపై జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. ప్రజావ్యతిరేకతకు కొట్టుకుపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడం ద్వారా రాష్ట్రాల్లో ప్రయోజనం పొందాలని బీజేపీ శ్రేణులు తీవ్రంగా యత్నిస్తున్నాయి. బీజేపీ రెండుసార్లు అధికారంలోకి రావడానికి కారణమైన ఉత్తరప్రదేశ్‌లో సీఎం యోగి ఆదిత్యనాథ్ శాంతి భద్రతలపై దృష్టి సారించి, గ్యాంగ్ స్టర్లకు గుణపాఠం నేర్పుతూ ఓటు బ్యాంక్‌ను కాపాడుకుంటున్నారు. 2024 జనవరి లోపు రామమందిరం పూర్తి చేస్తామని ప్రకటించి పనులు ఉధృతం చేశారు.

## తెలంగాణలోనే అతిపెద్ద పారిశ్రామిక సమూహం చందన్‌వెల్లి

**మొదటి పేజీ తరువాయి..**
మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. ఐదేళ్ల కిందట చందన్‌వెల్లి, సీతారాంపూర్‌లో ఎక్కడ వెతికినా ఒక్క పరిశ్రమ లేని పరిస్థితి ఉండేదని, అలాంటి చందన్‌వెల్లిలో వెల్‌స్పన్ యాంకర్‌గా వచ్చిన తర్వాత మైక్రోసాఫ్ట్, అమెజాన్, కిటెక్స్ తదితర చాలా కంపెనీలు వచ్చాయన్నారు. తెలంగాణలోనే అతిపెద్ద పారిశ్రామిక సమూహం ఇక్కడే ఏర్పాటుకాబోతుందని తెలిపారు. బాలకృష్ణ గొయెంక 1985లో ఒక సంస్థను స్థాపించి.. ఈ రోజు గుజరాత్‌లో 25వేల మందికి ఉపాధికి కల్పిస్తున్నారని ప్రశంసించారు. గుజరాత్‌తో పాటు అమెరికాలోను పెట్టుబడులు పెట్టారన్నారు. ఆయన తొలిసారిగా గుజరాత్ నుంచి బయటకు వచ్చి తెలంగాణలో వెల్‌స్పన్ సిటీని ఏర్పాటు చేశారంటూ ధన్యవాదాలు తెలిపారు. ఇవాళ ప్రారంభించిన పరిశ్రమ యూనిట్‌ను గుజరాత్‌లో కచ్‌లోని ఏర్పాటు చేసేందుకు కంపెనీ ప్రణాళిక రూపొందించుకుందని, ఆయనను కలిసి తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని కోరినట్లు తెలిపారు.
ఈ మేరకు ఆయన కచ్‌లో యూనిట్ స్థాపనను విరమించుకొని చందన్‌వెల్లిలో ఏర్పాటు చేశారన్నారు. ఇప్పటికే రూ. 2వేలకోట్లతో రెండు యూనిట్లు ప్రారంభమయ్యాయని, రాబోయే ఐదారేళ్లలు రూ. 3వేల నుంచి రూ. 5వేలకోట్ల పెట్టుబడులు తెలంగాణలో పెడుతామని బాలకృష్ణ గొయెంకా చెప్పారన్న కేటీఆర్, మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాంతంలో మ్యానుప్యాక్చరింగ్ పరిశ్రమ రావొచ్చని కేటీఆర్.. రంగారెడ్డి జిల్లాలో చేవెళ్ల, వికారాబాద్, మహేశ్వరం జిల్లాలకు వెళ్లిన సందర్భంలో మాకు ఐటీ పరిశ్రమలు కావాలని అగుడుతున్నారన్నారు. మాకు ఐటీ పరిశ్రమ ఎందుకు రాదని? ఐటీ కొండాపూర్, గచ్చిబౌలిలోనే ఉండాలా? అని అంటున్నారని, 1000-1200 మంది ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఇచ్చేందుకు ఐటీ సెంటర్ ఏర్పాటు చేస్తామని బీకే గొయెంక ప్రకటించారని తెలిపారు. స్థానికంగా ఐటీ యాక్టివిటీ ప్రారంభమైతే చాలా మంది యువత హైదరాబాద్‌కు, బెంగళూరుకు వెళ్లాల్సిన పని లేకుండా స్థానికంగానే ఉద్యోగాలు చేసుకునే పరిస్థితి రావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానన్నారు. ఎయిర్‌పోర్ట్ నుంచి చందన్‌వెల్లి వరకు మెరుగైన రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. తెలంగాణలో అద్భుతంగా పత్తి ఉత్పత్తవుతుందని, ఎక్కడో విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన అవసరం లేదని గొయెంకా చెప్పారని, దాంతో స్థానిక రైతులకు న్యాయం జరుగుతుందని చెప్పారన్నారు. సౌత్ ఇండియా మిల్స్ అసోసియేషన్ సైతం తెలంగాణ ఉత్పత్తిని ప్రశంసించిందని కేటీఆర్ తెలిపారు. ఐకియాతో వెల్‌స్పన్‌కు ఒప్పందం ఉందని, ఇందులో స్థానిక మహిళలను భాగస్వాములను చేస్తే.. ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వెల్‌స్పన్ ప్రతినిధులు చెప్పడం సంతోషకరమన్నారు.

స్థానిక స్కిల్ డెవలప్‌మెంట్ ఏర్పాటు చేసి మహిళలు, యువతకు శిక్షణ ఇవ్వాలని స్థానిక ప్రజాప్రతినిధులకు సూచించారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ తరహాలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి మహబూబ్ నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలను సస్యశ్యామలం చేస్తామని కేటీఆర్ తెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్ద ఎత్తిపోతల పథకమైన కాళేశ్వరం ప్రాజెక్టును ప్రభుత్వం నాలుగేళ్లలో పూర్తి చేసిందన్న కేటీఆర్.. దురదృష్టవశాత్తు కొన్ని కారణాలతో పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు పనులు ఆలస్యమయ్యాయని పేర్కొన్నారు. కరెంటు సమస్యలను ఎలా పరిష్కరించామో, పారిశ్రామిక సమూహాలు ఎలా ఏర్పాటు చేసి పిల్లలకు ఎలా ఉపాధి అవకాశాలు పెంచుకుంటున్నామో.. అలాగే పాలమూరు ? రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని సీఎం కేసీఆర్ నాయకత్వంలో పూర్తి చేసుకొని ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసుకుందామన్నారు.

అంతకు ముందు వెల్‌స్పన్ గ్రూప్ చైర్మన్ బాలకృష్ణ గొయెంక మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో మరిన్ని పెట్టుబడులు పెట్టి చందన్ వెల్లిని వెల్‌స్పన్ వ్యాలీగా మారుస్తామని చెప్పారు. మంత్రి కేటీఆర్ విజన్.. చందన్ వెల్లి టూ సిలికాన్ వ్యాలీ అన్న కేటార్.. సీఎం కేసీఆర్ అద్భుత దార్శనికతతో ముందుకెళ్తున్నారంటూ ప్రశంసించారు. కార్యక్రమంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్వి నూతన కమిటీని ఎన్నిక

**జనగామ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని అరబిందో డిగ్రీ కళాశాలలో బిఆర్ఎస్వీ సోషల్ మిడియా జిల్లా ఇంచార్జ్ మబ్బు ఉదయ్ అధ్యక్షతన బిఆర్ఎస్వి నూతన కమిటీని ఎన్నిక నిర్వహించారు. ముఖ్య అతిధిగా బిఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు వంగ ప్రణీత్ రెడ్డి హాజరై మాట్లాడుతూ నేటి విద్యార్థి నాయకులే రేపటి



రాజకీయల్లో కీలకమని, విద్యార్థులు, యువకులు రాజకీయాలలోకి ఆసక్తిగా రావాలని, తమ జీవితమే కాకుండా సామాజానికి కూడా వారి సేవలు అవసరమని తెలియజేస్తూ కళాశాల నూతన కమిటీకి దిశ నిర్దేశం చేసి కమిటి నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల అధ్యక్షులుగా కె. సింధు, ఉపాధ్యక్షులుగా ఎన్. రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా ఎస్. అనూష, సంయుక్త కార్యదర్శిగా ఎల్. వైష్ణవి, కార్యదర్శులుగా నవీన్, ఫనిరాజ్, శృతి, అంజలి, అఖిల, శ్రీవాణి రవళిలకు కమిటీ బాధ్యతలను అప్పగించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నాయకులు నల్ల కిరణ్, విజయ్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

### సమాచార హక్కు చట్టం పర్యవేక్షణ సేవా సమితి
## సిద్దిపేట అధ్యక్షులుగా కాశబోయిన రవీందర్

**హుస్నాబాద్ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** సమాచార హక్కు చట్టం పర్యవేక్షణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు నారా బత్తుల అనంతచారి ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా, అధ్యక్షులుగా కాశబోయిన రవీందర్ ని జిల్లా ప్రధాన కార్యదర్శిగా కల్లెంల



శ్రీకాంత్ ను సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షులుగా దేవులపల్లి ఎల్లయ్య ను నియమించి నియామక పత్రాన్ని అందజేశారు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ర రాజేశ్వర్ రెడ్డి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కాశబోయిన రవీందర్ మాట్లాడుతూ.... సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తూ సమాచారం కోసం దరఖాస్తు విన్నపం స్వచ్ఛంద సమాచారం రికార్డుల తనిఖీ సమాచార హక్కు చట్టంపై పూర్తి అవగాహన కల్పిస్తూ అధికారులకు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ జిల్లాలో జరుగుతున్న అవినీతిని అరికడతనని అన్నారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు మాదాసి ప్రశాంత్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడూరు ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

### నర్సింగాపూర్ గడ్డం
## జలపతి రెడ్డి కుటుంబానికి పరామర్శ
### మానవత్వాన్ని చాటిన "మెట్ పల్లి డివిజన్ రెడ్డి లు"
### రూ. 1,65,500 ఆర్థిక సాయం

**మెట్ పల్లి ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గడ్డం జలపతి రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన



మెట్ పల్లి డివిజన్ రెడ్డి లు. జలపతి రెడ్డి భార్య కవిత కు మెట్ పల్లి డివిజన్ రెడ్డి ల తరుపున రూ. 1,65,500 లు అందించడం జరిగింది. జలపతి రెడ్డి పెద్ద కూతురు జస్మిత పై చదువుల కోసం అండగా ఉంటామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మెట్ పల్లి రెడ్డి డివిజన్ సభ్యులు మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాధవ్, సతీష్, రవి రెడ్డి, తిరుపతి, మహేష్, వెంకట్, అనిల్, దుర్గ ప్రసాద్, అజయ్, రత్నాకర్, శేఖర్, తదితర మెట్ పల్లి డివిజన్ రెడ్డి లు పాల్గొన్నారు.

### ప్రజా సంఘాల వేదిక ఆధ్వర్యంలో
## "నృత్య రూపకం" జయప్రదం చేయండి



**వేలేరు ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** మండల కేంద్రం వేలేరు లోడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర, సంఘం శరణం గచ్చామి, ప్రజా సంఘాల వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న నృత్య రూపకం జయప్రదం చేయాలని, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వేల్పుల రవి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు అని అంబేద్కర్ ఆశయాలు లక్ష్యసాధన కోసం రూపొందించిన అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారిచే 24-02-2023 శుక్రవారం సాయంత్రం 6:00 గంటలకు వేలేరు ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో ప్రదర్శించబడును. సామాజిక సంఘాలు, ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులు, అభ్యుదయవాదులు, స్థానిక ప్రజానీకం అందరూ హాజరై తిలకించాలని విజ్ఞప్తి చేశారు.

### వైద్య విద్యార్థిని 'ప్రీతి' పాయిజన్ ఇంజక్షన్
# ఇంజెక్ట్ చేసుకొని ఆత్మహత్యాయత్నం

- సీనియర్ 'సైఫ్' వేధింపులే కారణం అంటున్న తండ్రి
- మెరుగైన వైద్యం కోసం నిమ్స్ కి తరలింపు

**హన్మకొండ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** వరంగల్ జిల్లాలోని కాకతీయ వైద్య కళాశాలలో ధరావత్ ప్రీతి పీజీ అనస్తీసియా మొదటి సంవత్సరం చదువుతోంది. ఇదే కళాశాలలో పీజీ రెండో సంవత్సరం చదువుతున్న సైఫ్ అనే ముస్లిం స్టూడెంట్.. ప్రీతిని నిత్యం చదువు రాదని వేధిస్తూ ఉండేవాడనీ.. అంతే కాకుండా ప్రీతి పై ఇబ్బందులకు గురించీ కళాశాలలో కొన్ని వాట్స్అప్ గ్రూప్ లలో కూడా పోస్టు చేశారని పలు ఆరోపణలు ఉన్నాయి. సైఫ్ వేధింపులు రోజురోజుకూ ఎక్కువ కావడంతో ప్రీతి తన అక్కకి ఫోన్ చేసి నాలుగు రోజుల క్రితమే విషయం చెప్పిందని తెలిపారు. అక్క తమ తండ్రి నరేందర్ కు చెప్పడంతో.. ప్రీతి తండ్రి నరేందర్ జరిగిన విషయాలను.. మట్టవాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మట్టవాడ పోలీసులు జరిగిన విషయాన్ని కెఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్ కు తెలపడంతో అతడు అనస్థీషియా హెచ్వోడి డాక్టర్ నాగార్జున్ రెడ్డికి సమాచారం ఇచ్చారు ఇద్దరు కలిసి విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించి ఇద్దరి డ్యూటీ టైం లో మార్చారు అయినా మర్చిపోని ప్రీతి రాత్రి అంతా ఎంజిఎం ఆసుపత్రిలో అనస్తీషియా విభాగంలో నైట్ డ్యూటీ చేసి ఉదయం 6 గంటలకు డ్యూటీ



ముగించుకొని పక్కనే ఉన్న రూమ్ కి వెళ్లి ఏదో ఇంజక్షన్ తీసుకొని ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టింది. లోనికి వెళ్ళిన ప్రీతి బయటికి రాకపోవడంతో పక్కనే ఉన్న నర్స్ వెళ్లి చేసేసరికి ప్రీతి కింద పడి ఉందని వెంటనే వైద్యులు ఎంజిఎం ఆసుపత్రిలో ప్రీతికి చికిత్స ప్రారంభించామని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్ తరలించామని కెఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్ తెలిపారు. తన కూతురు ప్రీతిని సీనియర్ విద్యార్థి సైఫ్ వేధిస్తున్నాడని తమకు సమాచారం ఉందని తను రైల్వే బిగా విభాగంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నానని కూతురు వేధింపుల విషయాన్ని స్థానిక మట్టెవాడ పోలీసులకు ఫోన్లో ఫిర్యాదు చేశానని వారు కౌన్సిలింగ్ నిర్వహించినప్పటికీ అతని తీరు మారలేదని దీంతో తన కూతురు ప్రీతి మనోవేదనకు గురై ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టిందని ప్రీతి తండ్రి నరేందర్ అంటున్నారు. ప్రీతి తండ్రి నరేందర్ ఇచ్చిన పిర్యాదుతో కేసు నమోదు చేసుకున్నామని, ఇప్పటికే ప్రీతి ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టిన గదితో పాటు ఆమె సెల్ ఫోన్లు హాస్టల్ గదులను సీజ్ చేశామని, ఇంకా తోటి విద్యార్థులతో పాటు కళాశాల ప్రిన్సిపల్ ఇతర సిబ్బందిని విచారించాక పూర్తి వివరాలు తెలుస్తాయని ప్రస్తుతం ప్రీతి ఆరోగ్యం విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ తరలించామని వరంగల్ ఎసిపి బోనాల కిషన్ తెలిపారు.

## ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో ఆత్మీయ సమ్మేళనము

**కోరుట్ల ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** పట్టణంలోని కేదార్ గార్డెన్ లో 5, 20, 21, 22 వార్డ్ ప్రజలతో, రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ లు పాల్గొన్నారు. ఎమ్మెల్యే శ్రీ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలకు వివరించాలని, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. ఆసరా పథకం అనేది ప్రపంచంలోనే ఒక గొప్ప పథకం మని ఈ పథకం ద్వారా తెలంగాణలోని వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, బీడి కార్మికులు లబ్ధి పొందుతున్నారని, దేశంలోనే బీడి కార్మికులకు ఆసరా పింఛను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. బిజెపి ప్రభుత్వం పాలించే రాష్ట్రాలలో 600, 800 పెన్షన్లు ఇస్తున్నారని, అలాంటిది తెలంగాణలో మేము అది చేస్తున్నాము ఇది చేస్తున్నామని గొప్పలు చెప్పడం తప్ప ఇప్పటివరకు బిజెపి ప్రభుత్వం ఏం చేసింది లేదని తెలిపారు బిజెపి ప్రభుత్వం అన్ని రకాల ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూమతాల,కులాల పేరుతో ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుతుందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య



అనిల్, వైస్ చైర్మన్ గడ్డమీద పవన్, బీఆర్ ఎస్ పట్టణం అధ్యక్షులు అన్నం అనీల్ వార్డ్ కౌన్సిలర్స్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## తెలంగాణ యాస భాషలో అలరించిన కవి సమ్మేళనం

**జనగామ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** తెలంగాణ యాస, భాష ఔనత్యాన్ని తెలుపుతూ కొనసాగిన కవి సమ్మేళనం అలరించింది. జనగామ జిల్లాలో బుధవారం జి.వై.గిరి ఫౌండేషన్, జనగామ రచయితల సంఘం (జరసం), కవి హృదయం సాహిత్య వేదికల ఆధ్వర్యంలో పద్య రచయిత గంగరాజు శ్రీనివాసరావు అధ్యక్షతన కవి సమ్మేళనం కొనసాగింది. విశిష్ట అతిధిగా కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు తెలంగాణ భాషను కధ వస్తువుగా తీసుకుని సృజించిన సాహిత్యం అందరిని ఆలోచింపజేసింది. మాతృభాష గొప్పతనాన్ని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో కవులు జిలకర వెంకన్న, రెడ్డి రత్నాకర్ రెడ్డి, పానుగంటి రామమూర్తి, లగిశెట్టి ప్రభాకర్, అయిలా సోమనర్సింహచారి, జి. కృష్ణ, గంగరాజు శ్రీనివాస రావు,బుదారపు లావణ్య, డా. వేముల సదానందం, గడ్డం మనోజ్ కుమార్ గౌడ్, చాపల మహేందర్, గూటం రమేష్, వెంకటరమణ గుండు, రంగరాజు ప్రసాద్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, రేణుకుంట్ల మురళి,కన్నారపు శివశంకర్, మాన్యపు భుజేందర్, జోగు సుదర్శన్, అంకాల సోమయ్య పాల్గొన్నారు. అనంతరం పాల్గొన్న కవులకు ప్రశంసాపత్రం అందజేశారు. జరసం అధ్యక్షులు అయిలా సోమనర్సింహచారి స్వాగతం పలుకగా గడ్డం మనోజ్ కుమార్ గౌడ్ వందన





సమర్పణ చేశారు.

# తెరాస గుండాల్లారా ఖబర్దార్

**తరిగొప్పుల పిబ్రవరి 22 (ప్రజామంటలు):** వరంగల్ లో యూత్ కాంగ్రెస్ నాయకులు తోట పవన్ పై దాడిని ఖండించిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి మరియు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశానుసారం మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ ఆవరణంలో మండల యూత్ కాంగ్రెస్ మరియు ఎన్ఎస్‌యూఐ నాయకులు కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు అర్జుల అరుణ్ రెడ్డి మరియు యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గాదపాక శ్రీనివాస్ మాట్లాడుతూ తెరాస గుండాల్లారా మా కాంగ్రెస్ నాయకుల జోలికి వస్తే ఊరుకునేది లేదు మీ ఆటలు ఇక సాగవు. రేవంత్ రెడ్డి ఆత్ సే హాత్ జోడో పాదయాత్రతో రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందనే భయంతోనే తెరాస గూండాలు ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని మీరు ఎన్ని దౌర్జన్యాలు కుట్రలు చేసినా కాంగ్రెస్ పార్టీ నాయకులు గాని కార్యకర్తలు గాని మీ దౌర్జన్యాలకు భయపడరు ఈ రాష్ట్రంలో కేసీఆర్ నిరంకుశ పాలనను అంతమొందించే వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉత్సాహంతో పనిచేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెరాస గుండాలకు మిత్తితో సహా వారి లెక్క వారికి అప్పచెప్పుదాం అని కార్యకర్తలకు మనోధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మహేష్, యూత్



కాంగ్రెస్ జిల్లా నాయకులు చెవిటి అర్జున్ , ఉషా కిరణ్ మరియాపురం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పవన్, సభావాట్ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

**జగిత్యాల జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన యాస్మిన్ బాషాకి హార్దిక మర్యాధపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కోరుట్ల ఎమ్మెల్యే, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత.**



## నేరేళ్లలో బీజేపీ కార్నర్ మీటింగ్

**ధర్మపురి ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** మండలంలోని నేరెళ్ళ గ్రామంలో శక్తి కేంద్రం ఇన్చార్జ్ కోల రామన్న ఆధ్వర్యంలో ప్రజా




గోస-బిజేపి భరోసా లో భాగంగా కార్నర్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గాజుల మల్లేశం, మండల అధ్యక్షులు సంగెపు గంగారాం, రాష్ట్ర ధళిత మోర్చా కార్యదర్శి ఓరగంటి చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ సీనియర్ నాయకులు నలమాసు వైకుంఠం, బూత్ అధ్యక్షులు వేముల రమేష్, పాల ఉమేష్, మధిర శశి, గంగాధరి మధు, సంతోష్ లక్ష్మణ్, శ్రవణ్, గణేష్, దుబ్బన్న, అశోక్, మల్లేష్ నరేష్ వినోద్, నరేష్, సుదర్శన్ పాల్గొన్నారు.

## ధర్మపురిలో కుక్కల స్వైరవిహారం, కమిషనర్‌కు ఫిర్యాదు

**ధర్మపురి ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** గత కొన్ని రోజులుగా ధర్మపురి మున్సిపల్ పరిధిలో కుక్కల స్వైరవిహారంచేస్తూ, బైక్ ల వెంట పడటం, స్కూల్ కు వెళ్ళేటప్పుడు చిన్న పిల్లలపై దాడి చేయడం, గుంపులు గుంపులుగా కూడలుల పెద్ద భయపెట్టడం వలన ప్రజలు ఇబ్బందులు



పడుతున్నారని కాంగ్రెస్ కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. చాలా సార్లు సాధారణ సమావేశాల్లో ఈ విషయం మీ దృష్టికి తీసుకువచ్చినా, వీటిపై ఎటువంటి పరిష్కారం చూపకపోవడంతో, రోడ్ల పై ఉండే ఊరకుక్కల వల్ల ఏదేని జరగరాని నష్టం జరిగితే అధికారులదే బాధ్యత అని హెచ్చరించారు. ఫిబ్రవరి, మార్చి నెలల్లో వీటి వల్ల ఎక్కువ ప్రమాదం జరిగే అవకాశం వున్నందున ఆపడానికి పరిష్కారం కానీ, అడవి ప్రాంతాలకు తరలించే ప్రత్యామ్నాయం కానీ, ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం పై వేముల నాగలక్ష్మి, సంఘనభట్ల సంతోషి, జె. పద్మ, గరి అరుణ, సంతకాలు చేశారు.

### జనగామ మున్సిపల్
## 2023-24 బడ్జెట్ ప్రత్యేక సమావేశం

**జనగామ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** జనగామ పురపాలక సంఘ కార్యాలయ కౌన్సిల్ హాల్‌లో "2023-24 బడ్జెట్ ప్రత్యేక సమావేశం" చైర్మన్ పోకల జమున అధ్యక్షతన నిర్వహించారు. మొత్తం అంచనా




ఆదాయం (2023-24) రూ.20.07 కోట్లు. మొత్తం అంచనా వ్యయం (2023-24) రూ. 20.07 కోట్లు కాగా ఇట్టి బడ్జెట్ 2023-24ను ఆమోదించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ప్రఫుల్ దేశాయ్, వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్ , కమిషనర్ జె. రజిత, కౌన్సిలర్లు, కోఆప్షన్ నెంబర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

### బి.సి. సంక్షేమ సంఘం జగిత్యాల
## మండల అధ్యక్షునిగా బందెల మల్లయ్య

**జగిత్యాల ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** హైదరాబాదులో బిసి ముఖ్య నాయకుల సమావేశంలో జగిత్యాల జిల్లా జగిత్యాల మండలం చల్గాల్ గ్రామానికి చెందిన మున్నూరుకాపు కులస్తుడు, నీటి సంఘం అధ్యక్షులు జగిత్యాల జిల్లా రైతు ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి ఉప సర్పంచ్,మరియు ఏఎంసి డైరెక్టర్ గా సేవలందించిన బందెల మల్లయ్య రైతులను చైతన్యపరిచే వివిధ బి.సి. సామాజిక కార్యక్రమాలలో భాగస్వాములైనందుకు, వివిధ బి.సి. ఉద్యమాలలో పాల్గొన్నందుకు గాను మరియు మున్నూరుకాపు సంఘలో క్రియాశీలకంగా



వ్యవహరించినందుకు, కుల సంఘాలను బలోపేతం చేయడంలో ముఖ్యపాత్ర పోషించినందుకు గాను బందెల మల్లయ్య ను జగిత్యాల జిల్లా బి.సి. సంక్షేమ సంఘం జగిత్యాల రూరల్ అర్బన్ మండలాల అధ్యక్షునిగా నియమించడమైనది. బి.సి. సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎం.పి ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, బి.సి. సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీపతి రమేష్ సూచన మేరకు బందెల మల్లయ్య బి.సి. సంక్షేమ సంఘం జగిత్యాల రూరల్ అర్బన్ మండలాల అధ్యక్షునిగా రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ నియమించడం జరిగినది. ఇట్టి నియామకం 22 నుండి అమలులోకి వచ్చునని రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ తెలియజేశారు.

# పటిష్ట విదేశాంగ విధానం మన ఆయుధం!

ఏ దేశానికైనా పటిష్టమైన విదేశాంగ విధానం ఉండాలి. ప్రపంచ దేశాల్లో గుర్తింపు రావాలి. కష్టసమయాల్లో ఆదుకోవాలి. అన్నార్తులను ఆదుకునే ప్రయత్నం చేయాలి. ఇరుగుపొరుగుతో ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటూనే..సర్వస్వతంత్‌ంగా మనగలగాలి. స్వాతంత్ర్యానంతరం మనం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాం. ఇటీవల మళ్లీ అలాంటి కుయుక్తులు సాగుతున్నాయి. ఇటీవలే పాక్ విదేశాంగ మంత్రి బిలవల్ భుట్టో ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. గుజరాత్ హంతకుడు అని విమర్శలు చేశారు. కానీ దేశంయావత్తూ ఆ వ్యాఖ్యలను ఖండించింది. కానీ బిబిసి విషయంలో మాత్రం మోడీపై ఎదురుదాడి చేస్తున్నారు. ఎన్నికలకు ముందు భారత్ పరువును బాజరుకీడుస్తుంటే ఒక్కటిగా ఉండాల్సిన నేతలు విమర్శలు చేయడం చూస్తుంటే...బిబిసి కుట్రల వెనక ఎవరి హస్తం ఉందన్నది గుర్తించాలి. ఇలాంటి దేశద్రోహ పనులను అంగీకరించరాదు. ఆదానీ విషయంలో కూడా అమెరికా కుబేరుడు చేసిన వ్యాఖ్యలను గర్హించాల్సిందే. దేశంలో మనం నిలదీయాల్సిన సమస్యల్లో విదేశీయులను తలదూర్చేలా చేయడం వల్ల అంతర్‌ఆజతీయంగా మనపరువును మనమే పోగొట్టుకున్న వారం అవుతాం. నిజానికి మోదీ హయాంలో ప్రపంచ దేశాల్లో భారత్‌కు లభించినంత గుర్తింపు మరే ప్రధానమంత్రి హయాంలో లభించలేదన్న విషయం ఎవరైనా గుర్తించాల్సిందే. కరోనా సమయంలో అనేక పేద దేశాలకు ఉచితంగగా వ్యాక్సిన సరఫరా చేసి వారికి అండగా నిలిచారు. అలాగే టర్కీ, సిరియా భూకంప బాధితులకుఅ ండగా నిలిచిన మన బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. గత ఎనిమిదేళ్లలో మోదీ ప్రపంచం లోని దాదాపు అన్ని దేశాలలోనూ పర్యటించి భారత్‌కు అంతర్జాతీయంగా అనితరసాధ్యమైన గుర్తింపు తీసుకుని వచ్చారు. ఏదేశమేగినా మోడీ గురంచి చర్చించుకునేలా చేశారు. విదేశాగ విధానంలో మోడీ కొత్త ఒరవడిని సృష్టించారు. అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యాలతోపాటు చైనాతో కూడా సత్సంబధాలు నెలకొల్పడంలో మోడీ విజయం సాధించారు. చిన్నిచిన దేశాలకు ఆపన్నహస్తం అందించడం ద్వారా భారత్ వారికి అండగా నిలుస్తుందన్న భరోసా ఇచ్చారు. భారత దేశంలో విచ్ఛిన్నకర శక్తులను ఏరివేయడం, కశ్మీర్‌లో పాక్ ఉగ్రవాదానికి కళ్లెం వేయడం వెనుక ప్రపంచ దేశాల అండదండలున్నాయని,మోదీ వివిధ దేశాధినేతలతో ఏర్పర్చుకున్న సత్సంబంధాల వల్లే ఇవాళ మనకు అంతర్జాతీయ మద్దతు లభిస్తున్నదని విదేశీ వ్యవహారా లను పరిశీలించే వారెవరికైనా అర్థమవుతుంది. పాక్‌ను ఉగ్రవాద దేశంగా ప్రకటించడం, ఇస్లామిక్ దేశాలు కూడా ఆ దేశానికి మద్దతు నీయకపోవడం, అంతర్జాతీయంగా పాకిస్థాన్ ఏకాకి కావడం మొదలైన పరిణా మాలు భారత్‌కు అంతర్జాతీయంగా ఉన్న పట్టును సూచిస్తున్నాయి. ముఖ్యంగా అమెరికా అండదండలు ఆయనకు బలంగా లభించాయని స్పష్టమవుతోంది. ప్రపంచంలో మోడీ సమర్థ నేతగా ఎదగడం వల్లనే అనేక దేశాలు ఇప్పుడు భారత్‌వైపు చూస్తున్నాయి. ఈ రకమైన మద్దతు ద్వారా మనదేశ ప్రభ విస్తరించడమే గాకుండా ప్రపంచంలో మనకు పెద్దన్న పాత్రను కట్టబెడుతున్నాయి. ప్రధానంగా ఇస్లామిక్




టెర్రరిజంపై పోరాడుతున్న దేశంగా భారత్‌తో కలసి అనేక దేశాలు ముందుకు వస్తున్నాయి. అందులో అమెరికా కూడా ఉంది. అందుకే అమెరికాలో మోదీ పర్యటించి నప్పుడల్లా ప్రపంచం ఆసక్తిగా చూస్తోంది. ఇరు దేశాల్లో గతంలో ఎన్నడూ లేనంత చెలిమి నెలకొంది. ముఖ్యంగా మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత భారత్ – అమెరికాల మధ్య సాన్నిహిత్యం మరింత పెరిగింది. భారత్, అమెరికా ప్రభుత్వాధినేతల మధ్య ఎన్నడూ లేని రీతిలో దృఢంగా వున్నాయి. ఉగ్రవాదం, ఆర్థిక అసమానతలు, రక్షణ సహకారం, ఇంటెలిజెన్స్ సమాచార పంపిణీ, పర్యావరణం, సైబర్ నేరాలు, ఇంధన భద్రత, కమ్యూనికేషన్ విప్లవం, వర్తక సంబంధాలు, పెట్టుబడులు, మార్కెట్ విస్తరణ, ఉపాధి కల్పన వంటి అనేక విషయాలపై అమెరికా భారత్‌లు ఒక స్పష్టమైన అవగాహనతో ఉన్నాయి. భారత్, అమెరికాలు ప్రపంచంలో రెండు అతి పెద్ద ప్రజాస్వామిక దేశాలు మాత్రమే కాదు, అగ్రగామి ఆర్థిక వ్యవస్థలు కూడా. ఆర్థిక సత్తాలో ప్రథమ స్థానంలో ఉన్న అమెరికా, ఐదవ స్థానంలో ఉన్న భారత్ మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడడం ప్రపంచానికి అత్యంత ప్రయోజనకరంగా మారనుంది. అతిపెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్‌ను అమెరికా వదులుకోవడానికి సిద్ధంగా లేదు. అలాగే అనేకమంది మన మేధావులు ఇప్పుడు అమెరికన్ ఐటిని శాసిస్తున్నారు. గతంలో మోదీ పర్యటనతో భారతీయ అమెరికన్లలో ఒక రకమైన ఆత్మ స్థైర్యం, బలం ఏర్పడిందనడంలో సందేహం లేదు. అమెరికా జనాభాలో ఒక శాతంగా ఉన్న భారత అమెరికన్లు ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం కావాలని కోరుకుంటున్నారు. మరింతమందికి అమెరికా వెళ్లేందుకు వీసా నిబంధనలు సడలాలని సగటు భారతీయులు కోరుకుంటున్నారు. అమెరికాలో అణు ఇంధన రంగం నుంచి కమ్యూనికేషన్, ఆరోగ్య రంగాల్లో భారతీయులే కీలక పాత్ర పోషిస్తుండడం మనకు గర్వకారణం. ఇదంతా అంతర్జాతీయంగా భారత్ శక్తి, ప్రాధాన్యత పెరిగిందన డానికి సంకేతంగా నిలుస్తుంది. రానున్న కాలంలో అంతర్జాతీయ వేదికలపై భారత్ నిర్వహించబోయే కీలక పాత్రకు తాజా పిరణామాలు ఊపునిస్తుంది. ఉగ్రవాదాన్ని కలిసికట్టుగా నిర్మూలించడం ఎంత ముఖ్యమో, ప్రపంచ మార్కెట్‌లో చైనా దూకుడు తగ్గించడం కూడా అంతే ముఖ్యమని ఇరు దేశాలు భావిస్తున్నాయి. అమెరికా,చైనా దేశాల మధ్య పెరుగుతున్న స్పర్థలు, వాణిజ్య పోటీ భారత్‌కు ఎంతో ఉపకరిస్తుందనడంలో సందేహం లేదు. అంతేకాక అమెరికా టెక్నాలజీ సంస్థలకు భారత్‌లో లభిస్తున్న అతి పెద్ద వినియోగ మార్కెట్, బహిరంగ డేటా వరప్రదాయినిగా కనిపిస్తోంది. టెక్నాలజీ రంగంలో వస్తున్న మార్పులను వినియోగించుకోకపోతే ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదని అందరికీ తెలుసు. ఈ నేపథ్యంలో ఆధునిక కాలానికి సంబంధించిన సవాళ్లను 5జీ టెక్నాలజీ ద్వారా ఎదుర్కొనేందుకు భారత్ సంసిద్ధమవుతున్నది. టెక్నాలజీ రంగంలో అమెరికాకు సాటి రాగలిగిన దేశం లేదని మనకు తెలుసు. పసిఫిక్ మహా సముద్రంలో ఇరు దేశాల నౌకాదళ విన్యాసాలు, ఇంటెలిజెన్స్ సమాచార పంపిణీ కూడా మన రక్షణ పాటవం పెరిగేందుకు దోహదం చేస్తాయనడంలో సందేహం లేదు. ఇలా విదేవాంగ విధానంలో పటిష్టంగగా ఉండడంలో మోడీ నాయకత్వ ప్రతిభను ప్రస్తుతించాల్సిందే. ఈ క్రమంలో విదేశీ గడ్డపై నుంచి ఎలాంటి బురదజల్లే ప్రయత్నాలనైనా తిప్పి కొట్టాల్సిందే.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## మానవత

రాఘవపురంలో ప్రాథమిక పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న సోము తరగతి గదిలోకి ప్రవేశించడానికి ఉపాధ్యాయుడు అనుమతి కోరాడు. అప్పటికే ఒక అరగంట ఆలస్యం అయ్యింది.

క్లాసుకు లేటయ్యాని, ఎక్కడ ఉపాధ్యాయుడు అనుమతి ఇవ్వడో అని సోము భయంతో వణికిపోతున్నాడు. "ఈ రోజు నుంచి పరీక్షలు మొదలవుతున్నాయి అని తెలిసి కూడా అరగంట ఆలస్యంగా ఎందుకు



వచ్చావు ? చదువంటే అంత వెటకారంగా ఉందా ?" స్కేలు ఝుళిపిస్తూ కోపంగా అరిచాడు ఉపాధ్యాయుడు..

"రోజూ బయలుదేరే టైముకే బయలుదేరాను. అయితే దారిలో ఒక ముసలమ్మ కడుపునొప్పితో గింగుర్లు తిరిగిపోతూ వుంది. రోడ్డున పోయే వారు ఆమెను చూస్తూ నవ్వుకుంటూ, మనకెందుకని వెళిపోతున్నారు.

అప్పుడు నాకు మా అమ్మమ్మ చెప్పిన విషయం ఒకటి గుర్తొచ్చింది. ఎవరైనా ఆపదలో వున్నా లేక కష్టకాలం లో వున్నా, సాటి మానవునిగా వారిని మనకు చేతనైనంత ఆదుకోవడం మన కనీస ధర్మం. అందుకని ఇతరుల గురించి కొంత మన సమయం పక్కన పెట్టడం మన కనీస కర్తవ్యం అని తను తరచుగా చెబుతుండేది.

నేను నా వాటర్ బాటిల్ నుండి ఆమె చేత నీళ్లు తాగించాను. నా దగ్గర వున్న డబ్బులతో బన్ను, టీ కొని తాగించాను. పక్కనే వున్న మందుల షాపు నుండి కడుపు నొప్పికి మాత్రలు కొని వేయించాను. కొంతసేపటికి ఆవిడ కాస్త తెప్పరిల్లింది. అప్పుడు నేను బయలుదేరి వచ్చాను. అందుకే ఆలస్యం అయ్యింది మాస్టారు" చెప్పాడు సోము.

'అలాగా! సాటి మానవుల పట్ల ఎంత చక్కని దయ కనబరిచి నీ సేవా స్ఫూర్తిని చాటుకున్నావు. మీ అమ్మమ్మ గారు చెప్పిన ముఖ్యమైన విషయాలను కేవలం విని ఊరుకోకుండా, వాటిని అమలు చేసి సమాజానికి ఎంతో ఆదర్శంగా నిలిచావు. నీ వంటి బాలల వలన ఈ దేశం ప్రపంచ దేశాలలో అగ్రగామిగా నిలుస్తుంది. సోము చేసిన మంచి పనికి అందరూ చప్పట్లు కొట్టండి' అన్నారు ఉపాధ్యాయుడు. పిల్లలంతా చప్పట్లు కొట్టారు. ప్రధానోపాధ్యాయుడి ప్రత్యేక అనుమతి తీసుకుని సోము పరీక్ష రాసే అవకాశం కల్పించారు ఉపాధ్యాయుడు.

- సి హెచ్ ప్రతాప్
హైదరాబాద్

# ప్రాణాంతకం జలభీతి వ్యాధి

ర్యాబీస్ అనేది ఒక వైరస్ వల్ల సంభవించే ఒక వ్యాధి, ఇది వ్యాధి సోకిన జంతువు యొక్క లాలాజలం ద్వారా వ్యాపి స్తుంది. ర్యాబీస్ వ్యాధిని వ్యాపింపజేయు అనేక వాహకాలు ఉన్నాయి –ఎక్కువగా కుక్కలు మరియు గబ్బిలా లు. వైరస్ ఒక కాటు ద్వారా లేదా వ్యాధి సోకిన జంతువు యొక్క లాలాజలం ఒక గాయం కలిగిన చోట తాకినా సంక్రమించ వచ్చు. ఒకసారి సంక్రమించి నప్పుడు, వైరస్ శరీరంలో ప్రవేశిస్తుంది మరియు నాడీ వ్యవస్థపై దాడి చేసి కోమాకు దారి తీస్తుంది మరియు సరియైన చికిత్స చేయకపోతే చివరకు మరణానికి దారి తీస్తుంది. ర్యాబీస్‌లో రెండు రకాల ఉన్నాయి %--% అధిక కోపం మరియు పక్షవాతం. ర్యాబీస్ యొక్క ప్రధాన లక్షణాలు కాంతి కి తట్టుకోలేక పోవడం, నొప్పి, కండరాల స్పందనలు, చొంగ కార్చడం (అధిక – లాలాజలం, నీటిని చూసి భయపడటం. వ్యాధి యొక్క తదుపరి దశలలో, పక్షవాతం, కోమా సాధారణంగా సంభవిస్తాయి. ప్రపంచంలోని అనేక దేశాలలో రాబిస్ ఒక ముఖ్యమైన ఆరోగ్య సమస్యగా మిగిలి



పోయింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 18 నిర్లక్ష్యం చేసిన ఉష్ణమండల వ్యాధులలో ఇది ఒకటిగా జాబితా చేయబడింది. రాబిస్ దాదాపు ఎల్లప్పుడూ ప్రాణాంత కం. ఇది ఏదైనా వ్యాధి యొక్క అత్యధిక మరణాల రేటులో ఒకటి. ఏదేమైనా, రాబిస్ 100% నివారించ దగినది. క్రూరమైన కుక్క కాటు వలన సంభవించే మానవ మరణాల లో 99% పైగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో జరుగు తున్నాయి.

59,000 మంది ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా వ్యాధి వల్ల మరణిస్తున్నారు. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ , యునైటెడ్ స్టేట్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ (యుఎస్డిఎ)తో సహా ప్రధాన ఆరోగ్య సంస్థలు, ప్రపం చ ఆరోగ్య సంస్థ, వరల్డ్ ఆర్గనైజేషన్ ఫర్ యానిమల్ హెల్త్ , ఐక్యరాజ్య సమితి యొక్క ఆహార మరియు వ్యవసాయ సంస్థ, 2030 నాటికి కుక్కల ద్వారా వ్యాపించే రాబిస్ నుండి మానవ మరణాలను తొలగిస్తా మని ప్రతిజ్ఞ చేశారు. రేబీస్ ను పిచ్చికుక్క వ్యాధి, జలభీతి వ్యాధి అని కూడా అంటారు. ఇది క్షీరదాలకు చెందిన జంతువుల నుండి జంతువులకు వ్యాపించే ఒక వైరల్ వ్యాధి. ఉదాహర ణకు కుక్కలు, నక్కలు, తోడేళ్లు, పిల్లులు, ఎలుగు బంట్లు, కోతులు, తదితర కార్నివరస్ తదితర జబ్బుతో ఉన్న జంతువు మనిషికి కరిచినచో ఈ వ్యాధి మనుషులలో వ్యాప్తి చెందును. జంతువులలో నైనా, మనుషులలో నైనా ఈ వ్యాధి కనిపిస్తే చని పోవడము తప్ప మందులేదు. పిచ్చికుక్క కరిచిన వెంటనే టీకాలు (వ్యాక్సిన్) వేసుకుంటే ప్రమాదమేమీ ఉండదు. నూటికి నూరుపాళ్లు సురక్షితము.

రేబిస్ నరాలకు, మెదడుకు సంబంధించిన వ్యాధి. మెదడులో 'ఎన్–సెఫలైటిస్' అనే ఇన్ఫ్లమేషన్ లక్షణాలను కలుగజే యును. మిగతా ఏ వైరస్ వ్యాధి వలనైనా ఈ ఎన్–సెఫలైటిస్ లక్షణాలు కనిపించ వచ్చును. హెర్పీస్ వైరస్, ఎంటిరో వైరస్, ఆర్బో వైరస్, ముఖ్యముగా హెర్పెస్ సింప్లెక్ష్ టైప్ 1, వేరిసెల్లా జోస్టర్, మొదలగునవి. కొన్ని లేబొరేటరీ పరీక్షల వలన తేడాను కనిపెట్టాలి. ఏ క్షీరదమైనా, మానవులతో కలిపి ఈ వ్యాధికి గురి కావచ్చును. ఈ వైరస్ ఉన్న జంతువు ఇతర జంతువులను, మనుషులను కరడం వలన ఒకరి నుండి ఇంకొకరికి ఈ వ్యాధి వ్యాపిం చును. కొన్ని సమయాలలో గాలిలో ఈ వైరస్ ఎగిరి వ్యాపించే అవకాశమూ ఉంది. గబ్బిలాలు కరడం ద్వారానే ఈ జబ్బు సోకే అవకాశము చాలా ఎక్కువ. మనుషుల నుండి మనుషులకు కరుచుట వలన, కొంతమేరకు చర్మం లేదా కార్నియా ట్రాన్స్ – ప్లాంటేషన్, ముద్దుల వలన వ్యాపించే అవకాశమూ ఉంది.

జబ్బుతో బాధ పడుతున్న ఏ జంతువైనా మనుషులకు కరిస్తే రేబీస్–వైరస్ బాహ్య నాడీ మండలము ద్వారా కేంద్రనాడీ మండలం చేరి వ్యాధి లక్షణాలు కలుగ జేయును. ఇలా జరుగ డానికి పట్టే కాలము 9 రోజుల నుండి 90 రోజులలో జరుగును, దీనినే ఇంకుబేషన్ కాలము అంటాము. మన శరీరము పై మెదడుకు ఎంత దగ్గరగా కరిస్తే అంత తొందరగా వ్యాధి మెదడుకు చేరే అవకాశ ముంది. గాభరాగా ఉండడం, తికమక పడడం మితిమీరిన భయము, భయంకర మైన చూపు, తనదైన లోకములో విహరించ డం, నోటి వెంబడి లాలాజలం కారడం, గొంతు నొప్పి, ఏమీ మింగలేక పోవడం, నీటిని, ద్రావకాలను చూస్తే భయ పడడం. ఈ లక్షణాలు ముదిరి, గొంతు కండరాలు పెరాలసిస్ కి గురియై మనిషి ఏమీ తినలేక కోమాలోకి పోయి చని పోవును. జబ్బు లక్షణాలు కనిపించిన 2 నుండి 10 రోజులలో చని పోవును. ఒక వేళ అరుదుగా బ్రతికినా మెదడు దెబ్బతిని పిచ్చి వాడుగా బ్రతుకును.

ఎక్కువగా పెంపుడు జంతువులతో గడిపే వారు, పశు వైద్యులకు, పశువైద్య సిబ్బందికి, జంతు ప్రదర్శన శాలలో పనిచేసే వారికి రేబిస్ ఎక్కువగా వున్న ప్రదేశాలలో తిరిగేవారికి ఇవ్వాలి. వీరోసెల్ కల్చర్ వాక్షిన్ 1వ,7వ,14వ రోజులలో 3 వాక్షిన్లు తీసుకొని, ప్రతి సంవత్సరము 1 డోసు బూస్టర్ డొసుగా తీసుకోవాలి. ఇలా చేయడం వలన ఎటు వంటి ప్రమాదము ఉండదు. ఈ కుక్క కాటు (ఏ జంతువైనా సరే) మూడు రకాలు మైల్డ్, మోడరేట్, సివియర్. ఏది ఏమైనా కరిచిన చోట సబ్బుతో బాగా కడగాలి, యాంటిసెప్టిక్ లోషన్ రాయాలి. గాయము బాగా ఎక్కువైనా కుట్లు వేయ కూడదు, వేసితే వైరస్ క్రిములు కుట్లు లోపల ఉండిపోయి జబ్బు ఎక్కువ అవడానికి ఆస్కార ముంటుంది. రోజూ క్లీనింగ్ చేసుకోవడం మంచిది. సివియర్ కాటు అయితే గాయము చుట్టూ పాసివ్ వాక్షిన్ ఇంజక్షన్ చేయాలి. నొప్పి తగ్గడానికి డాక్టర్ సలహా మేరకు నొప్పిని తగ్గించే మాత్రలు వాడాలి. గాయము చీము పట్టకుండా యాంటి బయోటిక్కు వాడాలి. వాక్షిన్ ఇచ్చే ముందు ఆయా జంతువులు 10 రోజులు నిజముగా రేబిస్ అయినదో కాదో పరిశీలనలో వుంచాలి. ప్రస్తుతం మార్కెట్ లో 5 నుండి 6 రకాల వాక్షిన్లు దొరుకు తున్నాయి.



-ఆర్కె సంగనభట్ల
9440595494

కుక్క పిచ్చి ప్రవర్తన చూడాలి. సొంగ కార్చు చున్నదేమో చూడాలి. గజ్జి వగైరా వున్నాయేమో చూడాలి. పెంచిన కుక్కా, వూర కుక్కా అడిగి తెలుసుకోవాలి. తెలిసి ప్రతి పిచ్చి కుక్క కాటుకి పూర్తి కోర్సు ఇంజక్షన్లు వేసుకోవాలి.

వాక్షిన్ తీసికోని కేసులలో రేబీస్ వ్యాధి పూర్తిస్థాయిలో వచ్చి మనిషి చనిపోవును. ఈ వ్యాధికి చికిత్స లేదు.

# కమిటీ పేరుతో కాలయాపనా?

దేశం మొత్తాన్ని కుదిపి వేసినా, ప్రపంచంలో మన కంపెనీల విశ్వసనీయత మీద అనుమానం తలెత్తినా, మదుపర్లు లక్షల కోట్లు



పోగొట్టుకున్నా దేశ అత్యున్నత పార్లమెంటులో అదానీ హిండెన్‌బర్గ్ వివాదం మీద ప్రధాని నరేంద్ర మోడీ నోరు మెదపలేదు. మోడీ తీరుతెన్నులను గమనించిన వారు నోరు విప్పుతారని ఏ ఒక్కరూ ఆశించలేదన్నది కూడా పచ్చినిజం. ఎవరి స్టైల్ వారిది, తగిన తరుణం వచ్చినపుడు ఎవరి పద్ధతిలో వారు స్పందిస్తారు. పార్లమెంటులో ప్రతిపక్షాల డిమాండ్‌ను ఖాతరు చేయని అపర ప్రజాస్వామికవాది ఇప్పుడు సుప్రీం కోర్టుకైనా ఏదైనా నివేదిస్తారా ? లేక దేశ భద్రతకు సంబంధించిన అంశం కనుక కోర్టుకు చెప్పలేం అని దలాయిస్తారా? లేదా విచారణ, సూచనల కమిటీ పేరుతో కాలయాపన చేస్తారా? చూద్దాం! శుక్రవారం నాడు సుప్రీంకోర్టు ముందు ఒక ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది.

ఎంఎల్ శర్మ, విశాల్ తివారీ అనే ఇద్దరు న్యాయవాదులు ఒక దావావేశారు. అదానీ గ్రూప్‌కు వ్యతిరేకంగా అమెరికా కేంద్రంగా ఉన్న హిండెన్‌బర్గ్ సంస్థ కుట్రలో భాగంగా విడుదల చేసిన పరిశోధన నివేదిక మదుపర్లకు భారీ నష్టం కలుగ చేసినందున సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరిపించాలని విడివిడిగా కేసులు దాఖలు చేశారు.దీన్ని స్వీకరించిన కోర్టు సోమవారంనాడు విచారణకు తీసుకుంటామని వివాదం తలెత్తిన నేపథ్యంలో నియంత్రణ విధానం, తీసుకున్న చర్యల గురించి ఆరోజుకు నివేదిక ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా(సెబి)ని ఆదేశించింది. ప్రభుత్వం, సెబీని సంప్రదించి భవిష్యత్‌లో ఇలాంటి ఉదంతం పునరావృతం కాకుండా నియంత్రణ వ్యవస్థలను ఎలా పటిష్ట పరచాల్సిందీ, క్రమబద్ధీకరణ చట్టాలు, మార్కెట్ల నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన మార్పులు అవసరమైతే దాని కోసం ఒక నిపుణుల కమిటీ ఏర్పాటుతో సహా ఒక నివేదికను అందచేయాలని సొలిసిటర్ జనరల్‌ను కోరింది. కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తే ఒక కమిటీని వేయవచ్చని కూడా చెప్పింది. తాము దీని గురించి ఏదైనా చెబితే మార్కెట్ ప్రవృత్తి, మదుపుదార్ల విశ్వాసం మీద ప్రభావం చూపవచ్చని కోర్టు పేర్కొన్నది. భారత మదుపుదార్ల ప్రయోజనాలను ఎలా కాపాడాలన్నదే నిజంగా తమ తాపత్రయమని కోర్టు పేర్కొన్నది. బంతి ఇప్పుడు ఎక్కడ ఉన్నదీ చెప్పనవసరం లేదు.

జరిగిన పరిణామాలపై సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తితో విచారణ జరిపించాలని, హిండెన్‌బర్గ్ నివేదిక దేశ స్టాక్ ఎక్స్ఛేంజ్‌ను కుదిపివేయడమే కాదు, దేశంలోని వాణిజ్యవేత్తలను అనుసరిస్తున్న పద్ధతులను కూడా ప్రశ్నార్ధకంగా మార్చిందని పిటీషనర్లు పేర్కొన్నారు. నియంత్రణలు లేకుండా ప్రభుత్వరంగ బాంకులు రుణాలు ఇవ్వటం తీవ్ర ఆందోళనకరమైన అంశమని, బడా కార్పొరేట్లకు ఐదు వందల కోట్ల రూపాయలకు మించి ఇచ్చే రుణాలపై పరిశీలనకు ఒక ప్రత్యేక కమిటీని వేయాలని కూడా కోరారు. ఈ పిటీషన్ మీద విచారణ ఎలా జరుగుతుందో, ఏమి తేలుస్తారో చెప్పలేముగానీ పార్లమెంటులో ఈ అంశాన్ని లేవనెత్తకుండా ఒకవేళ ఎవరైనా అడిగినా సమాధానం చెప్పకుండా తప్పించుకొనేందుకు వీలుగా సుప్రీంకోర్టు సూచించినట్లుగా ఒక కమిటీ ఏర్పాటుకు కేంద్రం అంగీకరిస్తే కథ కంచికే. కోర్టు అందుకు అంగీకరిస్తే దాని నిర్ణయాన్ని తప్పు పట్టకూడదు గానీ ఇది నరేంద్ర మోడీ, అదానీ ప్రయోజనం కోసం దాఖలైన పిటీషన్ అనుకొనేందుకు అవకాశం ఉంది.

ప్రపంచంలో హిండెన్‌బర్గ్ వంటి షార్ట్ సెల్లర్స్, వారి లీలలు కొత్త కాదు. ఇలాంటి వారు ఉండటం మార్కెట్‌కే మంచిదని సమర్ధించేవారు ఉన్నారు. అదానీ కంపెనీల మీద ఇప్పుడు కాకుండా మరోఐదేండ్ల తరువాత గనుక ఇలాంటి నివేదిక వచ్చి ఉంటే ఇంకా పెద్ద ముప్పు వచ్చి ఉండేదని అనేక మంది అనుకుంటున్నట్లుగా మీరా యె ఎసెట్ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్స్ సిఐఒ రాహుల్ చద్దాతో నిర్వహించిన ఇంటర్వ్యూలో చెప్పిన అంశాన్ని ఫిబ్రవరి తొమ్మిదవ తేదీన టైమ్స్ ఆఫ్ ఇండియా రాసింది.'రానున్న 510 సంవత్సరాల్లో భారత్ గనుక ప్రపంచంలో మూడవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారితే మన కంపెనీలలో ఎక్కువ భాగం మరింతగా తనిఖీకి గురికావచ్చు. దీన్ని గతంలో చూశాము. కొంత మంది షార్ట్ సెల్లర్స్ చైనా కంపెనీల గురించి నివేదికలు రాశారు. కొన్ని నివేదికలు వాస్తవమే, కొన్ని సంచలనం కలిగించాయి. మార్కెట్ దాన్ని పెద్ద అంగలు వేయటంగా చూసింది. ఎక్కడైతే నివేదికలు వాస్తవమో అక్కడ స్టాక్స్ ప్రభావితం అయ్యాయి. అదానీ గ్రూపు విషయానికి వస్తే ఎక్కువ మంది మదుపుదార్లు ప్రైవేటు సంభాషణల్లోనే మాట్లాడుతున్నారు. ప్రముఖంగా ప్రస్తావించిన కొన్ని అంశాలను చూస్తే ఒక విధంగా చెడ్డలో మంచిగా చూస్తున్నారు. ఇప్పుడు గాకుండా ఐదేండ్ల తరువాత ఈ సమస్య తలెత్తివుంటే పెద్ద వ్యవస్థాపరమైన ముప్పుగా ఉండేది. దీన్నుంచి ప్రతివారూ పాఠం నేర్చుకున్నారని అనుకుంటున్నాను' అని చద్దా చెప్పారు.

ఇటీవల తాను ఐరోపా వెళ్లినపుడు ప్రతిచోటా మదుపర్లు తనను అదానీ ఉదంతం గురించి అడిగితే పైన చెప్పుకున్న అంశాలనే వివరించాల్సి వచ్చిందని, ఇంత జరిగాక తానైతే ఆచితూచి పెట్టుబడులు పెడతానని కూడా చెప్పారు. సంస్థాగత మదుపర్ల ఆలోచన ఎలా ఉందో చూశాము. ఎంతసేపూ షార్ట్ సెల్లర్లు, వారి వెనుక ఉన్న కుట్ర సిద్ధాంతాల చుట్టూ చర్చను తిప్పేందుకు చూస్తున్నారు. హిండెన్‌బర్గ్ నివేదిక తరువాత అదానీ కంపెనీ ఎఫ్‌పిఒ పేరుతో రూ. 20 వేల కోట్లను సేకరించేందుకు వాటాలను జారీ చేసింది. చిన్నచిన్న మదుపుదార్లెవరూ ముందుకు రాలేదు. కానీ ఆశ్చర్యంగా కొందరు రంగంలోకి దిగి వాటిని కొని అదానీ పరువు నిలిపేందుకు చూశారు. అలా ఎల్ఐసి కూడా మూడు వందల కోట్ల మేరకు దరఖాస్తు చేసిందని వార్తలు. వాటిని స్టాక్ ఎక్సేంజ్‌లో పెడితే కొన్నవారంతా చేతులు కాల్చుకొనేవారే. కానీ అదానీ ఆ అమ్మకాలను రద్దు చేసి ఆదుకున్న తన మిత్రులను రక్షించారు. ఇదొక పెద్ద కుంభకోణం, దీని మీద విచారణ జరపాలి. అస్థిర పరిస్థితి ఉన్నపుడు అదానీ కోసం ముందుకు వచ్చిన వారెవరు అన్నది బహిరంగం కావాల్సి ఉంది.

ఇక షార్ట్ సెల్లర్స్ అంటే ఎవరు అన్న ఆసక్తి చాలా మందిలో కలిగింది. అమరావతి ప్రాంత రైతులతో అగ్రిమెంటు చేసుకొని భూములు కొనుగోలు చేసి చేతులు కాల్చుకున్నవారి సంగతి తెలిసిందే. వైసిపి ప్రభుత్వం రాగానే మూడు రాజధానుల ప్రతిపాదన రంగంలోకి తేవటంతో భూముల ధరలు ఢమాల్ అన్నాయి. దాంతో ఒప్పందాలు చేసుకున్న వారు రైతులకు పెద్ద మొత్తంలో ఇచ్చిన బయానా సొమ్మును వదులుకొని లావాదేవీలను రద్దు చేసుకున్నారు. అదే అదనుగా ధరలు తగ్గటంతో కొందరు చౌకగా కొనుగోలు చేసిన వారూ ఉన్నారు.

# గణితంతో ఆటలాడుకొన్న చెన్నూరి సాహితి ప్రియుడు

## బాలసాహిత్యంతో పిల్లల మనసు దోచుకొన్న సుదర్శన్

వయసుతో పని లేకుండా, బాలా సాహిత్యంలో నిరంతరం కృషి చేసే చెన్నూరి సుదర్శన్ కు అనేక బహుమానాలు, అవార్డులు, సన్మానాలు కోకొల్లలు. ప్రజా మంటలు "నేటి కథ" శీర్షిక కింద రోజు ప్రచురిస్తున్న కథలలో ఐనా రచనలు అనేకం ప్రచురించబడ్డాయి.

ఆయన కీర్తికిరీటంలో మరో కలికి తురాయిలా, తెలుగు సాహిత్యానికి ఒనకాంతి రాజధాని లాంటి చెన్నై నగరంలో సత్కారం. తెలుగు బాల సాహిత్యంలో లబ్ధప్రతిష్టులైన చెన్నూరి సుదర్శన్ ను చెన్నై లోని "తెలుగు వెలుగు" అనే సంస్థ ఉగాది సందర్భంగా అవార్డ్ ను ఇచ్చి సత్కరించడం తెలుగు సాహిత్యానికే వన్నె తెచ్చే అంశం. గణితాన్ని అవపోసన పట్టిన చెన్నూరి, అక్షరాలతో కూడా ఎన్నో విన్యాసాలు చేశాడు. పిల్లల కథలు రాయడంలో దిట్ట.


ఆయన జీవన, రచనా ప్రయాణంలోని విశేషాలు ఆయన మాటలలోనే....

గణితశాస్త్ర ఉపన్యాసకుడిగా దాదాపు 26 సంవత్సరాలు విద్యా బోధన చేసాను. దాదాపు రెండు సంవత్సరాలు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా సేవలందించి 2010లో పదవీ విరమణ పొందాను. ఉద్యోగ సమయంలో కూడా ఆపిల్లల మనోవికాసానికి నిరంతరం కృషిచేసేవారు.

ఆయన గుయారించి, ఆయన మాటలలో..... విద్యార్థి దశనుండి పెయింటింగ్స్ చేయడం.. తెలుగు సాహిత్యం మీద మమకారంతో కవితలు, కార్టూన్లు, కథలు రాయడం అలవాటు ఉన్నా విద్యాబోధన మీద ఎక్కువగా శ్రద్ధ పెట్టేవాణ్ణి. 'ఎమ్సెట్ ప్రశ్నావళి–సాధనలు' అనే గ్రంథాన్నిఆంగ్ల, తెలుగు మాధ్యమాలలో రాసాను. జె.పి.పబ్లికేషన్స్ వారు ముద్రించారు.

పదవీ విరమణ అనంతరం తిరిగి సాహిత్యం మీద నిర్విరామంగా కృషి చేస్తున్నాను. 2012 మార్చిలో 'ముంబై ఒన్' పక్ష పత్రికలో 'అమ్మ మనసు అమూల్యం' మొదటి కథ అచ్చయ్యింది. ఆ స్ఫూర్తితో రచనలు వేగవంతం చేసాను.

నేటి వరకు దాదాపు 230 కథలు, 150 కవితలు, 200 కార్టూన్లు, రెండు నవలలు వివిధ పత్రికల్లో వచ్చాయి. కథలకు బొమ్మలు గీసుకుని, డిటిపి చేసుకుని పది పుస్తకాలు అచ్చు వేయించుకున్నాను. పాఠకులకు ఉచితంగా పంచుతున్నారు.



**ఇంతవరకు ప్రచురించిన కతా సంపుటాలు.**

1. ఝూన్సీ, హెచ్.ఎం.(కథా సంపుటి)
2. జీవన చిత్రం (ఆత్మకథ)
3. జీవనగతులు(కథా సంపుటి)
4. ప్రకృతిమాత(పిల్లల కథలు)
5. మహా ప్రస్థానం(కథా సంపుటి)
6. రామచిలుక (పిల్లల కథలు)
7. అమ్మ ఒడి (కథా సంపుటి)
8. రామబాణం (పిల్లల కథలు)
9. జర్నీ ఆఫ్ ఏ టీచర్ (నవల)
10. చెన్నూరి సుదర్శన్ కథలు(కథా సంపుటి)

'అనసూయ ఆరాటం (నవల), జీవన చక్రం (నవల), ఆత్మకథ రెండవ ముద్రణ, త్వరలో మీ ముందుకు రాబోతున్నాయి.

మెప్పుకోలు : రాష్ట్ర బెస్ట్ టెలీఫోన్ ఆపరేటర్ (1977), రాష్ట్ర బెస్ట్ టీచర్ అవార్డు (2008), శ్రీ వాకాటి పాండురంగారావు స్మారక జాగృతి సాహిత్య పురస్కారం, గిడుగు రామ్మూర్తి సాహిత్య పురస్కారం, ఐత భారతి చంద్రయ్య సాహిత్య పురస్కారం, గుర్రం జాషువా జయంతి సందర్భగా తెలుగు అకాడెమీ వారిచే 'కవలల కలవరం' కథకు సన్మానం, యాదగిరి ఛానెల్ 'సాహితీ సౌరభాలు' కార్యక్రమంలో ఇంటర్వ్యూ, సి.ఎం.ఆర్ ఛానెల్ లో 'పోటువ' కథ సమీక్ష ప్రసారం..ఇంకా పలు కథలకు, కార్టూన్లకు బహుమతులు.

# తనకు ప్రాణహాని ఉంది

### తన ఇంటి వద్ద రెక్కీ నిర్వహించినట్లు అనుమానం

### క్యాసినో నిందితుడు చీకోటి ప్రవీణ్ ఆరోపణ

**హైదరాబాద్,ఫిబ్రవరి22(ప్రజామంటలు):** తన ఇంట్లో జరిగిన చోరీలో కుట్ర కోణం ఉందని చికోటి ప్రవీణ్ ఆరోపించారు. రాత్రి సమయంలో తన ఇంటి చుట్టూ కొత్తవారు తిరుగుతున్నారని చెప్పారు. రెండు రోజుల క్రితం చికోటి ప్రవీణ్ ఇంట్లో దూరిన దొంగ ఆయన కారును ఎత్తుకుపోయాడు. సైదాబాద్‌లోని ఆయన ఇంట్లో ఉన్న కారును గుర్తు తెలియని వ్యక్తి దొంగతనం చేశాడు. విషయం గుర్తించిన ప్రవీణ్ పోలీ సులకు సమాచారం




అందించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే కారు ఎత్తుకు పోయిన వ్యక్తి రోడ్డుపై యాక్సిడెంట్ చేసి.. ఆ కారును అక్కడే వదిలేసి వెళ్లిపోయాడు. తనకు ప్రత్యర్థుల నుంచి ప్రాణహాని ఉందని, కొంత కాలంగా రెక్కి నిర్వహిస్తున్నారని చికోటి ప్రవీణ్ అన్నారు. పోలీసులు విచారణ జరిపి సెక్యూరిటీ పెంచాలని కోరారు. క్యాసినో కేసుకు సంబంధించి ఈడీ దర్యాప్తులో ఉందని, క్యాసినో నిర్వహిస్తున్నానని.. అది నా ప్రొఫెషన్ అని మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానంగా చికోటి ప్రవీణ్ చెప్పారు. ప్రభుత్వానికి టాక్సులు చెల్లించి లీగల్‌గా ఉన్న దగ్గరే క్యాసినో నడుపు తున్నానని అన్నారు. అయితే హిందుత్వం తన రక్తంలోనే ఉందని, హిందుత్వం కోసం క్యాసినోను వదులుకోడానికి తాను సిద్ధమని స్పష్టం చేశారు. అవకాశం ఉంటే రాజకీయాల్లోకి రావడానికి కూడా సిద్ధమని చికోటి ప్రవీణ్ అన్నారు.

## కర్టాకలో ఆర్టీసీ బస్సు చోరీ - తెలంగాణలో పట్టివేత

**హైదరాబాద్,ఫిబ్రవరి22(ప్రజామంటలు):** కర్ణాటకలో ఏకంగా ఆర్టీసీ బస్సునే చోరీ చేశారు. బస్టాండ్‌లో నిలిపి ఉన్న బస్సును గుర్తు తెలియని వ్యక్తి ఎత్తుకెళ్లాడు. కర్ణాటకలో చోరీ అయిన ఈ బస్సును తెలంగాణ సరిహద్దులోని తాండూరులో గుర్తించారు. కర్ణాటక, తాండూరు పోలీసుల సహకారంతో 12 గంటల్లోనే బస్సు ఆచూకీని కనిపెట్టారు. కర్ణాటక రాష్ట్రం చించొల్లి ఆర్టీసీ బస్టాండ్‌లో ఉన్న ౦ఐ38ఈ971 నెంబర్ గల బస్సును మంగళవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తి ఎత్తుకెళ్లాడు. గమనించిన ఆర్టీసీ సిబ్బంది గుల్బర్గా డీసీ వీరేష్?తో పాటు.. చించొల్లి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విచారణ చేపట్టారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర సరిహద్దులోని తాండూరు పోలీసుల సహకారం కోరారు. వివిధ ప్రాంతాల్లోని సీసీ కెమెరాలను పరిశీలించగా.. తాండూరు మండలంలోని భూ కైలాస్ వద్ద చోరీ అయిన బస్సును గుర్తించారు. వెంటనే కర్ణాటక, తాండూరు పోలీసులతో పాటు.. డీసీ, సిబ్బంది భూకైలాస్ వద్దకు చేరుకుని బస్సును స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 12 గంటల్లోనే పోలీసులు, అధికారులు బస్సు ఆచూకీని కనిపెట్టారు. మరోవైపు బస్సును ఎత్తుకెళ్లిన నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. చోరీ అయిన బస్సును గుర్తించడంలో సహకరించిన కర్ణాటక పోలీసులతో పాటు.. తాండూరు పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీసు సిబ్బంది శివకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## రాజకీయ నాయకుల విమర్శలతో తమకు పరాభవం

### కొజ్జా అని విమర్శించడం దారుణం అన్న ట్రాన్స్‌జెండర్

**హైదరాబాద్,ఫిబ్రవరి22(ప్రజామంటలు):** తమపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కారణంగా ఎమ్మెల్యే శంకర్ నాయక్, వైఎస్ షర్మిల క్షమాపణ చెప్పాలని ట్రాన్స్ జెండర్లు డిమాండ్ చేసారు. రాజకీయాలకు సంబంధించిన కార్యక్రమాల్లో కొజ్జా అనే పదాన్ని వాడటం ఎంత వరకు సమంజసమని ట్రాన్స్ జెండర్ కృష్ణ ప్రశ్నించారు. పదే పదే ఆ పదాన్ని వాడుతూ తమ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. తమతో ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చినవాళ్లు ఇలా మాట్లాడటం సరికాదన్నారు.

తమకూ అన్ని చట్టాలు ఉన్నాయని.. పెద్ద పెద్ద హోదాల్లో ఉండి తమను ఇలా మాట్లాడటం ఎంతవరకు కరెక్ట్ అని ఆరోపించారు. సమాజాన్ని తిడుతున్న వాళ్లు ప్రజల్ని ఎలా పాలిస్తారని నిలదీశారు. తమకు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయ నాయకుల మాటల వల్ల తమ మనోభావాలు దెబ్బ తింటున్నాయని ట్రాన్స్ జెండర్ అవంతిక అన్నారు. ఇప్పుడిప్పుడే సమాజంలో హుందాగా బ్రతుకుతున్నామని.. ఇలాంటి వాఖ్యలు చేయొద్దన్నారు. ఇక పై కొజ్జా లాంటి పదాలు వాడి తమను తిడితే.. ఎవరైనా సరే వాళ్లను రాష్ట్రంలో తిరగనివ్వకుండా చేస్తామన్నారు. ఏం మొహం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తారో చూస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ట్రాన్స్ జెండర్ల కోసం కొత్త చట్టం తీసుకురావాలని అవంతిక డిమాండ్ చేశారు.

## రౌడీల్లా ప్రవర్తిస్తున్న బిఆర్ఎస్ నేతలు

### చికిత్స పొందుతున్న పవన్‌కు షర్మిల పరామర్శ

**హైదరాబాద్,ఫిబ్రవరి22(ప్రజామంటలు):** బీఆర్ఎస్ నేతలు రౌడీల్లాగా ప్రవర్తిస్తున్నారని వైఎస్ఆర్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యేల అవినీతి ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అసలు లా అండ్ ఆర్డర్ బతికే ఉందా అని షర్మిల ప్రశ్నించారు. సికింద్రాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ నేత పవన్‌ను ఆమె పరామర్శించారు. హనుమకొండలో రెండు రోజుల క్రితం



పవన్ పై బీఆర్ఎస్ కార్యకర్తలు దాడి చేశారు. దీనిపై స్పందించిన షర్మిల.. ఈ దాడి ఘటనపై సీఎం కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికార పక్షాన్ని ప్రశ్నిస్తున్న వారిని బీఆర్ఎస్ నేతలు టాగంట్ చేస్తున్నారని షర్మిల మండిపడ్డారు. ప్రతి పక్షంలో ఉండి ప్రజల తరపున ప్రశ్నించినందుకు పవన్ పై దాడి చేయడం బీఆర్ఎస్ పార్టీకి తగదన్నారు. పవన్ ముఖాన్ని గుర్తు పట్టకుండా దాడి చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతలు మనుషుల్లాగా ప్రవర్తించడం లేదన్నారు. ప్రజలకు, ప్రతిపక్షాలకు కేసీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని షర్మిల నిలదీశారు.

## కానిస్టేబుల్‌పై దాడిలో కాంగ్రెస్ కార్యకర్త అరెస్ట్

**హన్మకొండ,ఫిబ్రవరి22(ప్రజామంటలు):** హనుమకొండలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పాదయాత్రలో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ సాధిక్‌పాషాపై దాడిచేసిన కాంగ్రెస్ కార్యకర్తను పోలీసులు అరెస్ట్ చేశారు. సుబేదారి ఇన్‌స్పెక్టర్ షూకూర్ కథనం ప్రకారం.. రేవంత్‌రెడ్డి పాదయాత్రలో కానిస్టేబుల్ రోప్‌పార్టీ విధుల్లో ఉన్నాడు. కమలాపూర్ మండలం మర్రిపల్లి గ్రామానికి చెందిన ఉప్పుల శివప్రసాద్ పలుమార్లు రోప్‌పార్టీ పోలీసులను దాటుకుంటూ రేవంత్‌రెడ్డిని కలవడానికి ప్రయత్నించగా కానిస్టేబుల్ సాధిక్‌పాషా అడ్డుకున్నారు. శివప్రసాద్ కక్ష పెంచుకుని సాధిక్‌పాషాపై సోమవారం రాత్రి ఏడున్నర గంటల సమయంలో హనుమకొండ ఏషియన్ మాల్ రోడ్డులో దాడి చేశాడు. పోలీసుల ఫిర్యాదు మేరకు శివప్రసాద్‌ను అరెస్ట్‌చేసి ఐపీసీ 353, 307 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.



ఆహ్లాదకరంగా నిర్మించిన పల్లె ప్రకృతి వనం




అన్ని హంగులతో ముస్తాబై అందుబాటులో ఉన్న వైకుంఠ దామము.

## మండలంలో ఆదర్శంగా - అభివృద్ధిలో

# అదరహో... ఎర్రబెల్లి గ్రామం

### పల్లె ప్రగతితో మారిన ఊరు స్వరూపం

### 80 శాతం సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి

### మండలంలో ఆదర్శ గ్రామంగా నిలుస్తున్న ఎర్రబెల్లి

### ఆనందం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

**వేలేరు, ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** వేలేరు మండల కేంద్రం లోని ఎర్రబెల్లి గ్రామం అభివృద్ధిలో అదరహో అని నిరూపించుకుంది. పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకొని గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకున్నారు. గ్రామ సభలు నిర్వహించి ప్రణాళిక ప్రకారంగా



రహదారి చుట్టుపక్కల ఏపుగా పెరుగుతున్న హరితహారం మొక్కలు

రూపొందించుకొని అన్ని పనులను అమలు చేయడంతో ఫలితం నేడు ప్రతిబింబిస్తుంది. ఏడాదిన్నర కాలంలో అన్ని హంగులతో ముస్తాబై ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకువచ్చారు.

గ్రామంలోని అన్ని కాలనిలో మురికి కాలువలు సీసీ రోడ్లు 80 శాతం వరకు పూర్తి చేసుకున్నారు.గ్రామంలో ప్రతి వీధికి అడుగడుగునా కరెంట్ పోల్స్ కి ఎల్ ఈడి లైట్లను ఏర్పాటు చేసుకున్నారు.గ్రామంలో పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా వైకుంఠ ధామం, పల్లె ప్రకృతి వనం,డంపింగ్ యార్డు, షెగ్రియేషన్ షెడ్,అవెన్యూ ప్లాంటేషన్,పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణాలను పూర్తి చేశారు.మిషన్ కాకతీయ పథకం కింద చెరువులను,కుంటలను పునర్నిర్మించుకున్నారు. అదేవిధంగా మిషన్ భగీరథ పథకం కింద 3 వాటర్ ట్యాంక్ లను నిర్మించి ప్రతి ఇంటికి నల్లా ద్వారా త్రాగు నీటి సదుపాయాన్ని అందచేశారు. గ్రామంలో 50 వేలతో తడి పొడి చెత్త బుట్టలను కొనుగోలు చేసి ప్రతి ఇంటికి పంపిణీ చేశారు.

ప్రజలకు ప్రతి రోజు తడి పొడి చెత్తపై అవగాహన కల్పించి ప్రతి రోజు తడి పొడి చెత్తను సేకరించి గ్రామ పంచాయతీ ట్రాక్టర్




గ్రామ ఆవరణలో ఉన్న సామూహిక మరుగుదొడ్లు

ద్వారా షెగ్రియేషన్ షెడ్ , డంపింగ్ యార్డు కు తరలిస్తున్నారు. .తెలంగాణకు హరితహారం కార్యక్రమం ద్వారా గ్రామంలో విడతల వారీగా 10 వేల మొక్కలను నాటారు.ప్రతి మొక్కకు ట్రిగార్డును అమర్చగా అందులో దాదాపు 96శాతం మొక్కలు బ్రతికినవి,నాటిన ప్రతి మొక్కకు ట్రాక్టర్ ద్వారా ప్రతిరోజు నీరు అందిస్తున్నారు.గ్రామంలో నర్సరీ ,పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారు.ఇందులో వివిధ రకాల పూలు,పండ్లు నీడ నిచ్చే మొక్కలను నాటించి ప్రకృతి వనాన్ని అందమైన సుందర పార్కులాగా తయారు చేసుకున్నారు.

ఊర చెరువులు, కుంటలు ఒకే దగ్గర ఉండటంతో ఊరికి సరికొత్త అందాన్ని ఇచ్చింది. పారిశుద్ధ్య చర్యలలో భాగంగా గ్రామం లోని దాదాపు 4కి.మీ.రోడ్లు 3 కి.మి మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించడం జరుగుతుంది. హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ సహకారంతో ఎమ్మెల్యే నిధుల నుండి నూతనంగా ఎర్రబెల్లి నుండి హవల్దార్ పల్లి వరకు రూ.46 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణం చేపట్టారు.అలాగే ఎర్రబెల్లి నుండి కొత్తకొండ వరకు మట్టి రోడ్లను మొరం పోయించి మరమ్మతులు చేపించారు.

నర్సరీ నుండి మీది తండా వరకు మట్టి పోయించి రోడ్డు మరమ్మతులు చేపించారు.పట్టణాలలోనే కాకుండా పల్లెల్లో కూడా



నూతనంగా నిర్మించిన బిటి రోడ్డు

ప్రతిక్షణం ప్రతినిఘా లాగా గ్రామంలో 12 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఎక్కడ ఏం జరిగిన ప్రతిక్షణం పాలకవర్గం నిఘా పెడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా సీసీ కెమెరాలలో పర్యవేక్షిస్తు చర్యలు తీసుకుంటున్నారు. గ్రామ పంచాయతీ నుండి ప్రజలందరికీ ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా ఫిల్టర్ నీళ్లను సరఫరా చేస్తున్నారు.ఇంత అద్భుతంగా గ్రామాన్ని తిర్చిదిద్దినందుకు గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

### గ్రామాన్ని అభివృద్ధిబాటలో తీర్చిదిద్దడమే మా లక్ష్యం



కొన్ని ఏండ్ల తరబడి తీష్ట వేసిన సమస్యలను మా నియోజకవర్గ ఎమ్మెల్యే సతీష్ కుమార్ సహకారంతో తక్కువ సమయంలో పల్లె ప్రకృతి పనులతో పరిష్కారానికి పునాది పడేలా చేసాం.దీంతో సంవత్సరంన్నర కాలంలోనే పనులు పూర్తి చేసి సమస్యలకు చెక్ పెట్టాం. ఎర్రబెల్లి గ్రామాన్ని అభివృద్ధి బాటలో తీర్చి దిద్దడమే మా లక్ష్యం అని, రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో ఎమ్మెల్యే సతీష్ కుమార్ సహకారంతో ఇంకా ఎన్నో మరిన్ని అభివృద్ధి పనులు చేసి చూపిస్తామని, మా గ్రామానికి అన్ని విధాలుగా వెన్నుండి నడిపించి మాకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు మేము ఎప్పుడు ఋణపడి ఉంటాం అని తెలిపారు. ఈ అభివృద్ధిని ముందంజలో నడిపించిన మా పాలకవర్గనికి ధన్యవాదాలని కొనియాడారు.

- గూడ కవిత రాజ్ కుమార్, సర్పంచ్



### గ్రామ అభివృద్ధిని చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది.

ఇంతవరకు ఎవరు చేయలేని మార్పును ఈ కొద్దీ రోజుల్లో ఇంతలా తిర్చి దిద్దిన సర్పంచ్ గూడ కవిత రాజ్ కుమార్ ,ఉప సర్పంచ్ అల్లం సతీష్ అలాగె గ్రామ పంచాయతీ పాలకావర్గానికి మా గ్రామానికి ఎప్పుడు ఆపద్బాంధవుడిగా ఉండి మాకు సహకరిస్తున్న ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కు మా గ్రామం తరుపున కృతజ్ఞతలు తెలియాయచేస్తున్నాం.

-గుడికందుల సంజీవ్, గ్రామస్థుడు

### గతంలో ఎన్నడూ చూడని అభివృద్ధిని ఇప్పుడు చేసి చూపించాం గర్వంగా ఉంది



గ్రామంలో ఇంతవరకు ఇంత మార్పును ఎన్నడూ చూడలేదు.గతంలో ఎన్నడూ చూడని అభివృద్ధిని ఇప్పుడు మా పాలకవర్గం తరుపున మా గ్రామాన్ని తీర్చిదిద్దే అవకాశం మాకు దక్కినందుకు చాలా గర్వంగా సంతోషంగా ఉంది. గ్రామంలో వీధులు మొత్తం సీసీ రోడ్లుగా మారాయి.దీంతో గ్రామ వీధులు సుందరంగా తయారయ్యాయి.పట్టణాలకే పరిమితం అనుకున్న పార్కులు ఇప్పుడు గ్రామాల్లో అత్యంత సుందరంగా తీర్చిదిద్దాం.దీంతో గ్రామ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందుతుంది.ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని గ్రామంలో 12 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసాం. మా దేవుడు మా నియోజకవర్గ నాయకులు ఎమ్మెల్యే సతీష్ కుమార్ తో ఎప్పుడు కలిసి మెలిసి ఉంటున్నాం కాబట్టే వారు మా గ్రామానికి అన్ని విధాలకు సహాయం చేస్తున్నారు. రానున్న రోజుల్లో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని ఇలాగే వారి చల్లని చూపు మా గ్రామం మీద ఎల్లప్పుడూ ఉండాలని మా గ్రామం తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నాం.

- అల్లం సతీష్, ఉప సర్పంచ్

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

### నిర్మల్ ఆస్పత్రిలో సిటి స్కాన్ ప్రారంభం

### మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి వెల్లడి

**నిర్మల్,ఫిబ్రవరి22(ప్రజామంటలు):** ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్య సహాయం అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని హంగులతో సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని అటవి, పర్యావరణ




శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. తెలంగాణలో అన్ని ఆస్పత్రుల్లో ప్రత్యేక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్య తీసుకుంటోందని అన్నారు. బుధవారం నిర్మల్ జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆస్పత్రిలో రూ.1.5 కోట్లతో ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ యంత్రాన్ని ప్రారంభించి, సేవలను అందుబాటులోకి తీసుకొ చ్చారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటు తరువాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో నిర్మల్ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అందించే విధంగా అన్ని వసతులను సమకూర్చామని వెల్లడించారు. పేదరికం కారణంగా ఖరీదైన వైద్యానికి దూరమవుతున్నారని, అలాంటి వారి కష్టాలను తీర్చడానికే ప్రభుత్వ ఆస్పత్రిలో సిటి స్కాన్ (ఏర్పాటు చేశామన్నారు. దీంతో పేద ప్రజలకు ఆర్థిక భారంతో పాటు దూర భారం తగ్గిందని తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో పడకల సంఖ్యను పెంచామని, మాతా శిశు సంరక్షణ కోసం చేపట్టిన చర్యల వల్ల సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగిందని పేర్కొన్నారు. సర్జరీలు, సిజెరీయన్లును పూర్తిగా తగ్గించగలిగామని వెల్లడించారు. డయాగ్నస్టిక్ సెంటర్ ద్వారా వివిధ వ్యాధుల నిర్ధారణ పరీక్షల సదుపాయాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని స్పష్టం చేశారు. రూ.42 కోట్లతో జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి భవన సముదాయన్ని నిర్మిస్తున్నామని, వైద్య కళాశాల ఏర్పాటుకు రూ.166 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. త్వరలోనే టెండర్లు పిలిచి, సీఎం కేసీఆర్ చేతుల మీదుగా వైద్య కళాశాల భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. రూ.30 కోట్లతో మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్, నిర్మల్ మున్సిపాలిటీ పరిధిలో 2 వేల డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మిస్తున్నామని, వాటిలో 1200 ఇండ్ల నిర్మాణం పూర్తి కావచ్చిందని తెలిపారు. వీటిని కూడా సీఎం చేతుల మీదుగా ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు విఠల్ రెడ్డి, రేఖా నాయక్, టీఎస్ఐడీసీ చైర్మన్ వేణుగోపాలచారి, కలెక్టర్ వరుణ్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ విజయలక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### మంత్రి ఇంద్రకరణ్‌కు నిరసన సెగ

ఆదిలాబాద్ జిల్లా బోథ్‌లో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి నిరసన సెగ తగిలింది. కాంగ్రెస్ కార్యకర్తలు మంత్రి కాన్వాయ్‌ని అడ్డుకునేందుకు యత్నించగా పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రులు హరీశ్ రావ్, ఇంద్రకరణ్ రెడ్డిల పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే బీజేపీ, కాంగ్రెస్, ఎమ్మార్పీఎస్ నేతలను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఆదిలాబాద్ లోని ప్రభుత్వ ఆస్పత్రిలో సిటీ స్కాన్ మిషన్ ను ఇంద్రకరణ్ ప్రారంభించారు.



# దేవాలయాల అభివృద్ధికి కృషి

### హనుమాన్ ఆలయ నిర్మాణంలో మంత్రి తలసాని

**హైదరాబాద్,ఫిబ్రవరి22(ప్రజామంటలు):** దేవాలయ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరి శ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ గారు అన్నారు. బుధవారం అమీర్ పేటలోని హనుమాన్ దేవాలయం ముందు దాతల సహకారంతో నూతనంగా నిర్మించనున్న రేకుల షెడ్డు పనులను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ది చెందిన ఈ హనుమాన్ దేవాలయానికి ప్రతినిత్యం అనేకమంది భక్తులు వస్తుంటారని, భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా దాతలు, ప్రభుత్వ సహకారంతో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆలయం చుట్టూ నూతన రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఆలయం లోపల గ్రానైట్ ఎలోరింగ్ నిర్మాణం ఆలయం బయట భక్తుల కోసం టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా ఆలయం వెలుపల, ఆర్చికి పెయిం టింగ్ చేపట్టాలని చెప్పారు. ఆలయ పక్కన ఉన్న రోడ్లపై వాహ నాలను పార్కింగ్ చేస్తున్నారని, దీంతో ఇబ్బందులు పడుతున్నా మని, స్థానిక మహిళలు మంత్రి గారి దృష్టికి తీసుకురాగా, వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులను మంత్రి ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ రామకృష్ణ, అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలుగా ఇనుగుర్తి సరిత

**జగిత్యాల ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు ఇనుగుర్తి సరిత ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షురాలుగా నియామకం చేయడం జరిగింది. ఈ నియామకం ఉత్తర్వులు 22 నుండి అమల్లోకి వస్తాయి అని అన్నారు. ఈ సందర్భంగా ఇనుగుర్తి సరిత మాట్లాడుతూ.... ఇందుకు సహకరించిన రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శి గాజుల నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి ఓరగంటి భార్గవ రామ్, జగిత్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బ్రహ్మాండభేరి నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ సత్యనారాయణ, జిల్లా అధ్యక్షురాలు గంగం జలజ, నిన్నే విజయలక్ష్మి, పెండం చిన్న గంగాధర్ అలాగే సహకరించిన బి.సి బాంధువులకి కృతజ్ఞతలు తెలిపారు.



## పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి పరామర్శలు

**జనగామ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి నియోజకవర్గం లో పలు గ్రామాల్లో, పలువురి ఇండ్లకు వెళ్ళి వారిని



పరామర్శించారు. పాలకుర్తి మండలం అయ్యంగారిపల్లె లో ముస్కు కమలాకర్, మహేందర్, చిరంజీవి ల తండ్రి సోమయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని మంత్రి పరామర్శించారు. పాలకుర్తి లోని జిట్టబోయిన యాకయ్య తండ్రీ మల్లయ్య ఇటీవల మరణించగా ఆయన ఇంటికి వెళ్ళి ఆయన్ని మంత్రి పరామర్శించారు. అలాగే బొనగిరి రంగయ్య భార్య ఇటీవల మరణించగా, మంత్రి వారి ఇంటికి వెళ్ళి పరామర్శించారు. అలాగే గొట్టిముక్కల సుధాకర్ రెడ్డి ఇటీవల ప్రమాదానికి గురి అయి చికిత్స పొందుతుండగా ఆయన ఇంటికి వెళ్ళిన మంత్రి పరామర్శించారు. వారి కుటుంబాలను ఓదార్చి ధైర్యం చెప్పారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక

**హుజురాబాద్ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** హుజురాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని 30వ వార్డులో కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో కంటి



వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ గంధి రాధిక ఈ సందర్భంగా మాట్లాడుతూ.... దృష్టి లోపం ఉన్నవారు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మంగా తీసుకుంది కాబట్టి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ప్రతి ఒక్కరిని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ముక్క రమేష్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధూప, దీప, నివేదన కమిటీ ఆధ్వర్యంలో ఆలయాల పరిశీలన

**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దేవాలయాలకు ధూప, దీప, నివేదన స్కీములో అన్ని



జిల్లాలకు అదనంగా రెండో విడత దరఖాస్తులకు పరిశీలనకు అవకాశమిచ్చారు. ఇందులో భాగంగా పరకాల, ఎల్కతుర్తి, ధర్మసాగర్, దామెర మండలాలలో ఉన్న గ్రామాలలో ఉన్న ఆలయాలకు వెళ్లి నిత్య పూజ విధానం సరిగా జరుగుచున్నదా లేదా పరిశీలించి నివేదికను తయారు చేశామని దేవాలయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు గూడూరు సంజీవరెడ్డి తెలిపారు. కమిటీ సభ్యుడిగా కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలో ముఖ్య అర్చకునిగా పనిచేస్తున్న మొగిలిపాలెం రాంబాబుతో కలిసి పరిశీలించారు.

## బహుజన రాజ్యంలోనే అభివృద్ధి సాధ్యం

- **వంచిత్ బహుజన అఘాడి రాష్ట్ర కో ఆర్డినేటర్ విజయ్ కుమార్.**

**జగిత్యాల ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బహుజనులందరికి మేలు జరగాలన్నా, రాష్ట్రం అభివృద్ధి బాటలో నడవాలన్న బహుజన రాజ్యంలోనే సాధ్యమవుతుందని వంచిత్ బహుజన అఘాడి రాష్ట్ర కో ఆర్డినేటర్ డా. బండి విజయ్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణా లో బహుజనులు ఎక్కువగా ఉన్నారని ఏండ్లు గడుస్తున్నా బహుజనుల్లో అభివృద్ధి లేదన్నారు. బహుజనులు ప్రయోజనాలకోసం అంబేద్కర్ కుటుంబ పార్టీ అవసరం ఇక్కడ ఉందని గుర్తించారన్నారు. మహారాష్ట్రలో శివసేనతో పొత్తు కొనసాగిస్తున్నామని తెలంగాణలో ఒంటరిగా పోటీ చేస్తామన్నారు. దాదాపు 60 సీట్లలో విబిఏ అభ్యర్యులు బరిలో ఉంటారన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ మతోన్మాదాన్ని పెంచిపోషిస్తోందని రాష్ట్రంలో బీజేపీని వ్యతిరేకిస్తున్నామని చెప్పే బి.ఆర్.ఎస్. మతోన్మాదాన్ని అనచిన దాఖలాలు లేవన్నారు. త్వరలో నిజాం గ్రౌండ్స్లో పెద్ద బహిరంగ సభ ఏర్పాటు చేసి బహుజనుల్లో ఐక్యతను చాటుతామన్నారు. రాష్ట్రంలో దేశంలో బడుగు, బలహీన మైనార్టీ, షెడ్యూల్ కులాలను కేవలం ఓటు బ్యాంకుగా, చిన్న పతకాలకు లబ్ధిదారులుగా ప్రభుత్వాలు మార్చుతున్నాయని విజయ్ కుమార్ చెప్పారు. ఆచరణలో ఎక్కడను అంబేద్కర్ విధానాలు అమలు కావడం లేదని దేశంలో, రాష్ట్రంలో పరిపాలనలో ముఖ్యమైన పోస్టుల్లో దళిత ఐఏఎస్, ఐపీఎస్ లకు పోస్టింగులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 8 ఏండ్ల కాలంలో దళితులు అభివృద్ధిలో వెనుకబడి ఉన్నారని, దళితులకు 3 ఎకరాల భూమి భూటకమన్నారు. అగ్రకుల ప్రాజెక్టులకు కోట్ల రూపాయలు ఇస్తూ దళితబంధుకు నిధుల కొరత పెట్టారన్నారు. ఎస్సి, ఎస్టీ చట్టం నిర్వీర్యం అయ్యిందని, ఎస్సి కార్పొరేషన్ ఉనికి కోల్పోయిందన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ప్రైవేటు యూనివర్సిటీల్లో రిజర్వేషన్లు లేవన్నారు. రాష్ట్రం తీరు ఇలావుంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో మతోన్మాదాన్ని పెంచిపోషిస్తూ మనుధర్మ శాస్త్రం




అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ పేరుతో రిజర్వేషన్లు లేకుండా చేస్తూ బడుగు, బలహీన, దళిత, మైనార్టీల ఉనికిని ప్రశ్నార్థకంగా మార్చాలని చేస్తోందన్నారు. మనువాద పార్టీలను గద్దె దించడం బాబాసాహెబ్ అంబేద్కర్ కుటుంభంతోనే సాధ్యమవుతుందని వంచిత్ బహుజన్ అఘాడి పార్టీని బలోపేతం చేయాలని వంచిత్ బహుజన అఘాడి రాష్ట్ర కో ఆర్డినేటర్ డా. బండి విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ గవ్వల శ్రీకాంత్, తీగల శేఖర్, దాసరి వెంకటి, భూమ్ రాజ్, మహేందర్ లు ఉన్నారు.

## క్రీడా ప్రాంగణ నిర్మాణానికి పంచాయతీ సిబ్బందితో పనులా!?

**గొల్లపల్లి ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలంలోని శ్రీరాములపల్లె ఐకెపి కేంద్రం లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రీడా ప్రాంగణ నిర్మాణానికి పనులు పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున సిబ్బందితో పనులు





చేయించాడని ఎంపిటిసి భర్త లంబా లక్ష్మణ్ వార్డు సభ్యులు పలువురు రైతులు బుధవారం అడ్డుకున్నారు. రైతు వేదిక పక్కన నిర్మాణం పనులు భాగంగా పంచాయతీ కార్మికులతో దగ్గరుండి కార్యదర్శి పనులు చేయిస్తున్నారు. విషయం తెలుసుకున్న నాయకులు రైతులు సంఘటన స్థలానికి తల్లి వచ్చి నిబంధనలకు విరుద్ధంగా కార్మికులతో పనులు ఎలా చేయిస్తారంటూ కార్యదర్శి నిలదీశారు. కార్యదర్శి నిబంధనలను ఉల్లంఘించి ఇష్టా రాజ్యంగా చేస్తున్నాడని వైఖరి మార్చుకోకపోతే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దూల మధు గౌడ్, సంఘటన స్థలాన్ని వచ్చి క్రీడా ప్రాంగణ నిర్మాణాన్ని సహకరించాలని రైతులు కోరారు. అయితే రైతు కేంద్రంలో ప్రాంగణం నిర్మాణానికి రైతులు అభ్యంతరం తెలిపారు. రైతులు అనువైన స్థలం ఉంటే సూచించాల్సిందిగా తాసిల్దార్ పేర్కొన్నారు. సర్వేనెంబర్ 95 లో ప్రభుత్వ స్థలం అణువైనదిగా రైతులు సూచించారు. దీంతో గ్రామ దేవత ఆలయం సమీపంలోని సర్వేనెంబర్ 95 లో ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పూరపాటి రాజురెడ్డి, నాయకులు లంబ లక్ష్మణ్ గడ్డం బాబు, బొల్లం కొండయ్య, దొనకొండ మల్లయ్య, గడ్డం మల్లయ్య ,గడ్డం పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ లో ప్రపంచ ఆలోచన దినోత్సవ (వరల్డ్ థింకింగ్ డే) వేడుకలు

**జగిత్యాల ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ లో స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫౌండర్ లార్డ్ బడేన్ పావేల్ జయంతిని పురస్కరించుకుని ప్రపంచ ఆలోచన దినోత్సవం (వరల్డ్ థింకింగ్ డే) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ శ్రీ కొలగానీ మధుసూధన్, పాఠశాల డైరెక్టర్ మరియు జగిత్యాల స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ బియ్యాల హారి చరణ్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్వ మత ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా బియ్యాల హారి చరణ్ రావు మాట్లాడుతూ.... "స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమం యొక్క గొప్పతనాన్ని, స్కౌటింగ్ యొక్క లక్ష్యం, స్కౌట్ వాగ్దానం మరియు చట్టంపై ఆధారపడిన విలువ వ్యవస్థ ద్వారా యువకుల విద్యకు తోడ్పడడం,వ్యక్తులుగా స్వీయ-సంతృప్తి చెంది సమాజంలో నిర్మాణాత్మక పాత్రను పోషించడం లో స్కౌట్స్ అండ్ గైడ్స్ యొక్క పాత్ర గురించి తెలిపారు. అలాగే స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ శ్రీ కోలగాని మధు సూధన్ గారు మాట్లాడుతూ...."మెరుగైన ప్రపంచాన్ని నిర్మించడం లో స్కౌట్స్ అండ్ గైడ్స్ యొక్క పాత్ర చాలా అవసరము అని అన్నారు. శివరాత్రి పండుగ సందర్భంగా భక్తులకు సేవ చేసిన జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ స్కౌట్స్ అండ్ గైడ్స్ నీ ప్రత్యేకంగా అభినందించారు. ముమ్ముందు ఇంకా మంచి



కార్యక్రమాలలో పాల్గొని జిల్లా కి మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్స్ భూమారెడ్డి, హరికృష్ణ జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ స్కౌట్స్ అండ్ గైడ్స్ పాల్గొన్నారు.

## టోల్ ప్లాజా ఉద్యోగి ప్రసాదరావు కుటుంబానికి కంపెనీ 25 లక్షలు ఇవ్వాలి

**జనగామ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలోని రఘునాథ్ పల్లి మండలం కోమల్ల టోల్ ప్లాజాలో ఐటీ ఇంజనీరు ప్రాజెక్టు మేనేజర్ జలగం ప్రసాదరావు మంగళవారం సాయంత్రం టోల్ ప్లాజా వద్ద అస్వస్థకు గురై ఆకస్మికంగా మరణించిన కుటుంబానికి కంపెనీ యాజమాన్యం 25 లక్షల ఆర్థిక సహాయం అందించి వారి భార్యకు ఉద్యోగం ఇవ్వాలని సిపిఎం సిఐటియు జిల్లా కార్యదర్శులు ఎం. కనకా రెడ్డి, రాపర్తి రాజు డిమాండ్ చేశారు. జనగామ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ వద్ద వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వెల్ది గ్రామ సర్పంచ్ కొయ్యడ మల్లేశం సిఐటియు జిల్లా కోశాధికారి సుంచు విజేందర్ సిపిఎం రఘునాథపల్లి మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ సిపిఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర సురేష్



జలగం ప్రసాదరావు కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## మంగ శంకర్ పుట్టినరోజు గోవులకు పండ్లు, క్యారెట్ ఆకుకూరలు

**జనగామ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** జనగామ ఎలక్ట్రానిక్ మీడియా మంగ శంకర్ పుట్టినరోజు జనగామ పట్టణంలోని బాణాపురంలో గోశాలలో గోవులకు పండ్లు, క్యారెట్ ఆకుకూరలను ఆహారాన్ని అందించి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహా దారుడు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ.... పుట్టినరోజు సందర్భంగా మూగజీవాలకు ఆహారాన్ని అందించాలని కోరారు. జంతు సంరక్షణ జనగామ నిర్వాహకులు అరవింద్‌గౌడ్ నాగేష్ ని అభినం దించారు. గత కొన్ని రోజులుగా జనగామ పట్టణంలోని మూగజీవాలకు వానరం, శునకం, పక్షులకు గోవులకు తోచినంత ఆహారాన్ని అందిస్తూ మానవత్వాన్ని



చాటుకుంటున్న జంతు సంరక్షణ జనగామ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వినయ్, నల్ల వినోద్, బొట్ల సాయి, జంతు ప్రేమికులు తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ జూనియర్ కళాశాల ఫేర్ వెల్ డే వేడుకలు


**కోరుట్ల ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణంలోని రామకృష్ణ జూనియర్ కళాశాల ఫేర్వెల్ డే వేడుకలు స్థానిక సి.ఎం.ఆర్. గార్డెన్ లో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఎం.ఈ.ఓ.



రాజ గంగారాం హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ గంగారాం మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులు అని,దేశ భవష్యత్తు విద్యార్థి విద్యార్థుల పైనే ఆధారపడి వుంటుందని తెలిపారు. చిన్న చిన్న ఆవేశాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు.అలాగె తల్లి దండ్రుల ఆశయాలను ఆచరణలో పెడితే భవిష్యత్ లో అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కరస్పాండెంట్ యాద రామకృష్ణ , డైరెక్టర్ గడిపెల్లి హరిప్రియ అంజయ్య,ప్రిన్సిపల్ సకినాల రాజు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్, ఉపన్యాసక బృందం, సిబ్బంది మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుంటుబాన్ని పరామర్శించిన డా. కల్వకుంట్ల సంజయ్

**కొరుట్ల ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** గత వారం, యూసుఫ్ నగర్ గ్రామానికి చెందిన పంతంగి ఈశ్వరి అనే మహిళ తమ తోటలో అనపకాయ తెంపు తుండగా, ప్రమాదవశాత్తు 11 కెవి విద్యుత్ తీగ తెగి పడి మరణించింది. కరెంట్



తీగలు తెగి పడి మృతి చెందిన వారి కుటుంబాలను ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ.... ఈ సంఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం నుంచి విద్యుత్ శాఖ నుంచి రావాల్సిన నష్ట పరిహారం త్వరగా వచ్చే విధంగా కృషి చేస్తామని, బాధితులకు ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. వీరి వెంట కోరుట్ల ఎంపిపి తోట నారాయణ, మండల పార్టీ అధ్యక్షులు దారి శెట్టి రాజేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ల సురేష్ గౌడ్, మృతురాలి కొడుకులు అంజయ్య, హన్మండ్లు, స్థానిక నాయకులు నరేష్, రాజిరెడ్డి, చంద్రశేఖర్, రాజేందర్, సురేష్, రఘు, సాయి ఉన్నారు.

## పీవీ స్వగ్రామంలో ప్రజాగోస - బీజేపీ భరోసా

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 22 (ప్రజామంటలు) :** మండలంలోని వంగర గ్రామంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజాగోస – బీజేపీ భరోసా కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్




నియోజకవర్గ ఇన్చార్జ్ చాడ శ్రీనివాస్ రెడ్డి, హనుమకొండ జిల్లా ఇన్చార్జి డాక్టర్ మురళీధర్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. బిఆర్ఎస్ చేస్తున్న అక్రమాలు, అన్యాయాలు, అవినీతి గురించి వంగర గ్రామ ప్రజలకు అర్థం అయ్యేట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి గౌడ్, మండల అధ్యక్షులు పృథ్వీరాజ్ గౌడ్, శక్తి కేంద్రం ఇన్చార్జులు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం
# రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలి

**జనగామ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మిద్దెపాక ఎల్లయ్య పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహాసభ ప్రచార కరపత్రాలను సంఘం



జనగామ జిల్లా అధ్యక్షుడు కన్నారపు శివశంకర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య హాజరై మాట్లాడుతూ. మార్చి 4వ తేదిన ఉదయం 9 గంటలకు హైదరాబాద్ కింగ్ కోఠిలో గల తెలంగాణ సారస్వత పరిషత్ లో మహాసభ జరుగుతుందని తెలిపారు. మహాసభకు ముఖ్య అతిథులుగా ఎంపీ (రాజ్యసభ) ఆర్ క్రిష్ణయ్య, మాజీ ఎంపీ మందా జగన్నాథం, అంబేద్కర్ యువజన సంఘం ఉమ్మడి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జేబీ రాజు, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ప్రజా యుద్ధనౌక గద్దర్, రాజరతన్ అంబేద్కర్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. కుల-మతాలకు అతీతంగా ప్రతిఒక అంబేద్కరీయుడు మహాసభలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఏ రవిందర్, సుద్దాల కుమారస్వామి, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు తూడి ఆనంద్, మాచర్ల ఆశీశ్, బొల్లపెల్లి శ్రీనివాస్, కత్తుల శివశంకర్ యాదవ్, తోట సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## పుస్తె మట్టెలు అందించిన
# జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

**జగిత్యాల ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ అందించిన పుస్తె మట్టెలను పట్టణంలోని విద్యానగర్ కు చెందిన కట్టంగూరు రవీందర్ – లక్ష్మీల



కూతురు జ్యోత్స్న వివాహం ఈనెల 24న నిశ్చయమైనందున వారి కుటుంబం సభ్యులకు పుస్తె మట్టెలను, పట్టు చీరెతో పాటు ఆర్థిక సహాయాన్ని అందించారు జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.... మున్నూరుకాపు సంఘ అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని, ఇలాంటి సేవ కార్యక్రమాలు సంఘం అధ్వర్యంలో మరిన్ని చేపట్టాలని సంఘ నాయకులను కోరారు. అలాగే ఆర్థిక ఇబ్బందులలో ఉన్నవారు తమ దృష్టికి కాని సంఘం దృష్టికి తీసుకువస్తే తమవంతు సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు. గతంలో తల్లిదండ్రులను కోల్పోయిన కిష్టంపేట యువతి వివాహనికి కూడా పుస్తెమట్టెలు అందించామని ఈసందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బాధినేని రాజేందర్, మున్నూరుకాపు కళ్యాణ మండపం అధ్యక్షులు బండారి రాజ్ కుమార్, కౌన్సిలర్లు చుక్క నవీన్, తోట మల్లికార్జున్, బండారి నరేందర్, దీటి అంజయ్య, రంగు గోపాల్, కాశెట్టి తిరుపతి, కొక్కు గంగాధర్, చిట్ల రవీందర్, మల్లారెడ్డి, చిట్ల అంజన్న, బారతపు లింగారెడ్డి, సిరిపురం రాజేశం, ములాసపు రాజన్న, ఆరె రాజన్న, మాసం రమేష్, చిట్యాల భూమరెడ్డి, జంగిలి రవి, మరియు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ కులాలకు
# అతీతంగా సోదర భావంతో మెలగాలి

**జగిత్యాల ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** సమాజంలోని ప్రతి ఒక్కరు కులాలకు అతీతంగా సోదర భావంతో మెలగాలని సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ అన్నారు. సామాజిక సమరసతా వేదిక ఆధ్వర్యంలో జగిత్యాల గీతా భవన్లో సంత్ రవిదాస్, సంత్ సేవాలాల్, సంత్ గాడ్గే బాబా, రామకృష్ణ పరమహంస, స్వామి దయానంద సరస్వతి, ఛత్రపతి శివాజీ మొదలైన సమతా మూర్తుల జయంతి ఉత్సవాల సందర్భంగా 20 మంది శ్రమ జీవులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పాల్గొన్న సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్




జీ మాట్లాడుతూ దేశంలో వున్న అన్ని కులాల వారు సోదరభావంతో కలిసి మెలిసి ఉండాలని కోరారు. వెయ్యి సంవత్సరాలుగా సమాజంలో వున్న అంటరానితనం, కుల వివక్షత మొదలైన దురాచారాలను నిర్మూలించి, సామాజిక గౌరవంతో జీవించినప్పుడే దేశం ప్రగతి చెందుతుందన్నారు. అన్ని కులాల్లో మహనీయులు జన్మించారని, కులం కన్న గుణం మిన్న అని చాటి చెప్పిన మన పూర్వీకుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. సామాజిక సమరసతలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పారిశుధ్య కార్మికులకు, మోచి వారికి వస్త్రాలు బహుకరించి వారిని సత్కరించడం జరరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు కనికరం లచ్చన్న, జిల్లా అధ్యక్షులు గంగాధర్, ఉపాధ్యక్షులు నాగ కిషన్, భూమ్ రెడ్డి, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## 27న మంత్రి కేటీఆర్
# బహిరంగసభను విజయవంతం చేయాలి

- ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ లు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డి

**వేలేరు ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా వేలేరు మండలంలో ఈనెల 27న నిర్వహించే మంత్రి కేటీఆర్ బహిరంగసభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ లు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డిలు పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండలోని హరిత కాకతీయలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలోని చిల్పూరు, వేలేరు, ధర్మసాగర్ మండలాల్లోని ఎగువ గ్రామాలకు సాగునీరు అందించడం కోసం రూ.133 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు అయిన మూడు లిఫ్ట్ లకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. పీచర క్రాస్ రోడ్డు వద్ద శంకుస్థాపన, బహిరంగసభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గం లోని అన్ని మండలాల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు , యువకులు, రైతులు స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం వరంగల్ పోలీసు కమిషనర్ రంగనాథ్ తో కలిసి సభస్థలాన్ని పరిశీలించారు.



కార్యక్రమంలో జనగామ, హనుమకొండ జడ్పీ చైర్మన్ లు సంపత్ రెడ్డి, సుధీర్ కుమార్, ఎంపీపీ లు, జడ్పీటీసీలు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు
# జిల్లా వ్యాప్తంగా నాక బంధీ, విస్తృత తనిఖీలు

**జగిత్యాల ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ఆదేశాల మేరకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు నాకా బంధీ నిర్వహించారు. నాకా బంధీ లో ప్రతి ఒక్క వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసారు, జిల్లాలోకి వచ్చే అన్ని దారులు లలో పోలీస్



అధికారులు, సిబ్బంది వివిధ టీంలు గా ఏర్పడి ఏక కాలంలో ముమ్మర తనిఖీ లు చేసారు. సుమారు 1000 వాహనాలు తనిఖీ చేయగా ఇందులో సరైన డాక్యుమెంట్స్ మరియు నెంబర్ ప్లేట్స్ సరిగా లేని 167 వాహనాలను సీజ్ చేసారు., కొందరు అనుమానితులని విచారించి వారి ఆధార్ కార్డు తనిఖీ చేయడం జరిగింది. నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాలను, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను గుర్తించి వాటికి సరైన నెంబర్ ప్లేట్లను బిగించిన తర్వాత వాహనాలను విడిచి పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక శక్తులను, అనుమానిత వ్యక్తులను కట్టడి చేసేందుకు, నేరాల అదుపుకు జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లాలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఇలాంటి ముందస్తు తనిఖీలు నిర్వహిస్తూ ప్రజల్లో భద్రత భావాన్ని కల్పించడమే జిల్లా పోలీసులు లక్ష్యమని తెలిపారు. జిల్లాలో ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ వుంటే వెంటనే పోలీసుల కు ఫోన్ చేయాలని లేదా డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినచో వెంటనే చర్యలు చేపడతాం అన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుముఖం ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపినారు. నిబంధనలకు విరుద్ధంగా, ఇష్టారీతిన వాహన నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేయడం కొందరు వాహనదారులు ట్రాఫిక్ ఈ చలాన్ నుంచి తప్పించుకోవడం కోసం వాహనాలపై ఫ్యాన్సీ నంబర్ తో పాటు తప్పుడు నంబర్ లు సైతం ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆయా నంబర్ ప్లేట్లపై వివిధ ఆకారాలు, డిజైన్లు, పదాలు, అక్ష రాలు



గుర్తించలేనంతగా ఉంటున్నాయి. కొందరు కావాలనే వాటిని తొలగించడం, నంబర్ గుర్తించకుండా నెంబర్ ప్లేట్ విరగ్గొట్టడం చేస్తున్నారు. ఇలాంటి వారు వాహన తనిఖీల్లో పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కావున జిల్లా పరిదిలోని ప్రజలు అందరు పోలీస్ వారికీ సహకరించి తమ వాహనాల నెంబర్ ప్లేట్స్ నిబందనల ప్రకారం బిగించు కోవాలని, లేని పక్షం లో వాహనాలపై నంబర్ లేకుండా, నిబందనలకు విరుద్దంగా నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసి వాహనం నడిపితే వాహనదారుడిపై ఛీటింగ్ కేసులను నమోదు చేయబడుతాయని ఎస్పి గారు వాహనదారులకు సూచించారు .ఈ మధ్యకాలంలో నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉపయోగించి చైన్ స్నాచింగ్, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న దృష్ట్యా ఈ యొక్క తనిఖీలు నిరంతర నిర్వహించడం జరుగుతుందని కావున జిల్లా పరిదిలోని ప్రజలు అందరు పోలీస్ వారికీ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి.ఐ. లు కిషోర్, ఆరిఫ్ అలీ ఖాన్, రమణమూర్తి, లక్ష్మీనారాయణ, ప్రవీణ్ కుమార్, ఎస్ఐ లు ఏఎస్ఐ లు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్, హెూంగార్డులు పాల్గొన్నారు.

# నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోండి

- గొర్రెల కాపరులకు శ్రీహరి యాదవ్ పిలుపు

**సిద్దిపేట ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లాలోని మిట్టపల్లి గ్రామం లో జిల్లా పశువైద్యాధికారి జగత్ కుమార్ రెడ్డి తో కలిసి గొర్రెల మేకలకు నట్టల నివారణ మందుల కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ అధ్యక్షులు శ్రీహరి యాదవ్ మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వం లోని తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పశుపాలకుల కోసం ప్రధానంగా గొర్రెల కాపరుల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని అందులో భాగంగానే సంవత్సరానికి మూడు సార్లు ఉచితంగా నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం సిద్దిపేట జిల్లా లో అధికార లెక్కల ప్రకారం సుమారు ఎనిమిది లక్షల గొర్రెలు ఒక లక్షా ఎనభై వేల మేకలు ఉన్నాయని అందరు కచ్చితంగా వేయించుకొని పశుసంపదను పెంచుకోవాలన్నారు. నట్టల వల్ల గొర్రె మేకలు సరిగా పెరుగక అనారోగ్యం తో రైతులు నష్ట పోతారన్నారు, గతంలో సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే ఇచ్చేవారని మన తెలంగాణ ప్రభుత్వం మాత్రం మూడుసార్లు పూర్తి ఉచితంగా ఇస్తుందన్నారు. వీటితోపాటు సుమారు నలభై ఆరు రకాల మందులు ఇస్తుందన్నారు. ఆర్థిక ఆరోగ్య శాఖామాత్యులు హరీషన్న ప్రత్యేక కృషితో సిద్దిపేట జిల్లా గొర్రెల పశువుల హాస్టల్ ఏర్పాట్లు రాష్టానికి దేశానికి మార్గదర్శి గా మారబోతోందని, త్వరలో రెండో విడత గొర్రెల పంపిణీ కూడా నగదు బదిలీ పద్ధతి లో కొనసాగుతుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏడి సత్యపాల్ రెడ్డి, మండల పశువైద్యాధికారులు డా. చతుర్వేది, డా.



వేణుగోపాల్, ఎంపిపి వంగ సవిత ప్రవీణ్ రెడ్డి, వైస్ ఎంపిపి అల్లం ఎల్లం, పిఎసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్ యాదవ్, జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మామిండ్ల ఐలయ్య యాదవ్, డైరెక్టర్ పాతుకుల వెంకటేష్ యాదవ్, వార్డ్ సభ్యులు చింతల కుమార్ యాదవ్ మఠంరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో గోల్ మాల్

**నర్మెట ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** మండలంలోని వెల్లడ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో ప్రజా ప్రతినిధులు అధికారులు అనర్హులకు ఇండ్ల కేటాయింపు చేస్తున్నారని సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ అన్నారు. బుధవారం రోజున సిపిఎం ఆధ్వర్యంలో వెల్దండ గ్రామ అర్హులైన ఇండ్లు లేని నిరుపేదలతో కలిసి జనగామ ఆర్డీవో మధుమోహన్ వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సుంచు విజేందర్ మాట్లాడుతూ.... వెల్దండ గ్రామంలో ఇండ్లులేని నిరుపేదలకు కాకుండా వ్యవసాయ భూములు ట్రాక్టర్లు కలిగిన వారికి ఇండ్లు కేటాయించడం దారుణం అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ ప్రక్రియ ప్రభుత్వ నిబంధన ప్రకారం జరగలేదన్నారు. నిబంధనను ఉల్లంఘించి గ్రామసభ జరిపారని అందులో అర్హత లేని వారిని లబ్ధిదారుల గుర్తించారన్నారు. ఇప్పటికైనా అధికారులు అనర్హులతో కూడిన జాబితాను రద్దుచేసి మళ్లీ రీ సర్వే నిర్వహించి నిజమైన జాబితాని ప్రకటించాలని దాని తర్వాతనే డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ నిర్వహించాలని వారు అధికారం కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేష్ తనతోపాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## రాష్ట్ర విభజనపై
# సుప్రీంకోర్టులో విచారణ

- ఏప్రిల్ 11కు వాయిదా వేసిన ధర్మాసనం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి22(ప్రజామంటలు):** రాష్ట్ర విభజనపై సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై విచారణ వాయిదా పడింది.రాష్ట్ర విభజనపై ఉండవల్లి అరుణ్ కుమార్, తెలంగాణ వికాస్ కేంద్ర సహా పలువురు దాఖలు చేసిన పిటిషన్లను ఈరోజు సుప్రీంకోర్టులో విచారణకు వచ్చింది. రాజ్యాంగ ధర్మాసనాలు కొన్ని ప్రత్యేక కేసులపై విచారణ చేపట్టిన నేపథ్యంలో సుప్రీం ఈ కేసును వాయిదా వేసింది. బుధ, గురువారాల్లో కేవలం నోటీసులు



ఇచ్చిన పిటిషన్లపై, తుది విచారణలో ఉన్న పిటిషన్లపై మాత్రమే వాదనలకు తీసుకోవాలని ఉన్నతన్యాయస్థానం ఇటీవల ప్రత్యేక నిబంధన తీసుకువచ్చింది. సుప్రీంకోర్టు తాజా నిర్ణయం, రాజ్యాంగ ధర్మాసనాల కారణంగా ఈరోజు విచారణకు రావాల్సిన రాష్ట్ర విభజనపై దాఖలైన పిటిషన్లు వాయిదా పడ్డాయి. సుప్రీంకోర్టు తాజా సర్క్యులర్, రాజ్యాంగ ధర్మాసనం కేసు విచారణ నేపథ్యంలో రాష్ట్ర విభజన కేసుపై తేదీ నిర్ణయించాలని ఉండవల్లి తరపు న్యాయవాది అల్లంకి రమేష్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. గతంలో విచారణకు వచ్చినప్పుడు ఈరోజు విచారిస్తామని త్రిసభ్య ధర్మాసనం చెప్పిన విషయం తెలిసిందే. రాష్ట్ర విభజన సహేతుకంగా జరగలేదని దీనివల్ల రెండు రాష్ట్రాల మధ్య అనేక సమస్యలు తలెత్తుతున్నాని ఉండవల్లి సహా పలు వురు వ్యక్తులు పిటిషన్‌లో పేర్కొన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర విభజన జరగాలంటే కొన్ని ప్రత్యేక పరిస్థితులు నియమ నిబంధనలు అవసరమని ఆ మేరకు కేంద్రానికి తగిన ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో కోరారు. న్యాయవాది అల్లంకి రమేష్ విజ్ఞప్తితో పిటిషన్లపై విచారణను జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ నాగరత్న, జస్టిస్ పార్దీవాల ధర్మాసనం ఏప్రిల్ 11కి వాయిదా వేసింది.

# పయ్యావుల కేశవ్‌కు 'భద్రత కల్పించండి'

- ప్రభుత్వాన్ని ఆదేశించిన ఏపీ హైకోర్టు

**అమరావతి,ఫిబ్రవరి22(ప్రజామంటలు):** ఉరవకొండ ఎమ్మెల్యే, పబ్లిక్ అకౌంట్ కమిటీ చైర్మన్ పయ్యావుల కేశవ్ కు భద్రత కల్పించాల్సిందేనని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. భద్రతకు సంబంధించి పయ్యావుల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై గతంలో విచారణ జరుగగా.. కేశవ్‌కు భద్రత కల్పించాల్సిన అంశానికి సంబంధించి కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. అయితే ఈరోజు జరుగుతున్న విచారణలో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయలేదు.



దీంతో జోక్యం చేసుకున్న హైకోర్టు.. ఉరవకొండలో పరిస్థితులు ఏంటో తెలుసని.. అటువంటప్పుడు కౌంటర్ ఎందుకు దాఖలు చేయాలేదని ప్రశ్నిస్తూ కేశవ్‌కు వన్ ప్లస్ వన్ సెక్యూరిటీ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే ఐదు లేదా ఆరుగురు సెక్యూరిటీ సిబ్బంది పేర్లు ఇవ్వాలని పిటిషనర్‌కు ధర్మాసనం సూచించింది. అందులో ఇద్దరిని సెక్యూరిటీగా నియమించేందుకు తగిన ఆదేశాలు ఇస్తామని న్యాయస్థానం తెలిపింది. అయితే పిటిషనరే పేర్లు ఇవ్వాలని హైకోర్టు సూచించడం పట్ల ప్రభుత్వ న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేశారు. ముందు భద్రత కల్పించిన వ్యక్తులపై పిటిషనర్‌కు నమ్మకం ఉండాలి కదా అంటూ హైకోర్టు ప్రశ్నించింది. కేశవ్‌కు తొలుత వన్ ప్లస్ వన్ సెక్యూరిటీ కల్పించాలని హైకోర్టు స్పష్టం చేసింది. కాగా... కేశవ్ కు ఎప్పటి నుంచో ఉన్న టూ ప్లస్ టూ భద్రతను ఇటీవల ప్రభుత్వం తొలగించిన విషయం తెలిసిందే. ప్రభుత్వంపై కేశవ్ సహేతుకమైన ఆరోపణలు చేయడం... ముఖ్యంగా విద్యుత్ కొనుగోళ్లతో పాటు ఫోన్ టాపింగ్ అంశాలపై ఆరోపణలు చేయడం అప్పట్లో రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనాన్ని రేకెత్తించాయి. ఈ కారణంగానే రాష్ట్ర ప్రభుత్వం పయ్యావులకు సెక్యూరిటీని ఉపసంహరించుకుంది అంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఎన్నికలు వస్తున్న తరుణంలో నియోజవర్గంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తడం, మావోయిస్టుల నుంచి ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో తనకు భద్రత కల్పించాలని పయ్యావుల కేశవ్.. హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడంతో... పయ్యావులకు భద్రత కల్పించాల్సిందే అంటూ హైకోర్టు తేల్చిచెప్పింది. అదేవిధంగా టూ ప్లస్ టూ భద్రతపై విచారణ అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని హైకోర్టు స్పష్టం చేసింది.

# శ్రీవాణి టిక్కెట్ల కరెంటు బుకింగ్

- తిరిగి ప్రారంభించిన టిటిడి

**తిరుమల,ఫిబ్రవరి22(ప్రజామంటలు):** శ్రీవాణి టిక్కెట్ల కరెంటు బుకింగ్‌ను టీటీడీ పునఃప్రారంభించింది.తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో కేటాయిస్తున్న టిక్కెట్లు బ్లాక్ మార్కెటింగ్ అవుతుండడంతో గతేడాది డిసెంబర్ 29 నుంచి కరెంటు




బుకింగ్ కౌంటర్‌ను టీటీడీ మూసివేసిన విషయం తెలిసిందే.అయితే భక్తుల నుంచి వస్తున్న విజ్ఞాపనలు మేరకు తిరిగి తిరుమలలో ఆఫ్‌లైన్‌లో శ్రీవాణి దర్శన టిక్కెట్లు కేటాయింపుని ప్రారంభించింది. కాగా...టిక్కెట్ల కోటాను టీటీడీ భారీగా కుదించింది. గతంలో నిత్యం రెండున్నర వేల టిక్కెట్లను జారీ చేయగా..ప్రస్తుతం రోజుకు రూ.150 టిక్కెట్లకు మాత్రమే పరిమితం చేసింది. మార్చి 1 నుంచి రోజూ 400 టిక్కెట్లను జారీ చేయనున్నట్లు టీటీడీ ప్రకటించింది. ఎయిర్‌పోర్టులో ప్రస్తుతం నిత్యం 250 టిక్కెట్లను కేటాయిస్తుండగా.. నేటి నుంచి వాటిని 100 టికెట్లకు మాత్రమే కుదిస్తూ టీటీడీ నిర్ణయం తీసుకుంది.

# ఉగ్రంలో పోలీస్ ఆఫీసర్‌గా నరేశ్

ఒకప్పుడు కామెడీ హీరోగా పేరు తెచ్చుకున్న అల్లరి నరేష్... ఈ మధ్య ట్రెండు మార్చి సీరియస్ సినిమాల్లో కనిపిస్తున్నాడు. ఇప్పటికే ఆయన నటించిన 'నాంది' సూపర్ హిట్ కాగా ఆ తర్వాత నటించిన ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం' కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఓటీటీలో ఈ సినిమాకి మంచి ఆదరణ దక్కింది. దీంతో నరేష్ అదే వేవ్ లో కొనసాగుతున్నాడు. నాంది లాంటి బ్లాక్ బస్టర్ ఇచ్చిన దర్శకుడు విజయ్ కనకమేడల నే నరేష్ మరోసారి నమ్ముకున్నారు. ప్రస్తుతం ఇద్దరి కాంబినేషన్ లో 'ఉగ్రం' అనే సినిమా తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఫస్ట్ లుక్ పోస్టర్ తోనే నరేష్ మరో కెరీర్ లో మరో డిఫరెంట్ అటెంప్ట్ అని క్లారిటీ వచ్చేసింది. భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ అని నరేష్ లుక్ తోనే అర్థమైంది. తాజాగా కొద్ది సేపటి క్రితమే టీజర్ రిలీజ్ అయింది. టీజర్ ఆద్యంతం నరేష్ క్యారక్టరైజేషన్ ని హైలైట్ చేస్తుంది. కామెడీ పాత్రలు చేసే నరేష్ ఒక్కసారిగా భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ లో కి దిగిపోయారు. ఇందులో నరేష్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపిస్తున్నారు. ఆద్యంతం శత్రువులపై పోలీస్ పవరేంటో చూపించాడు. లైట్లే సి రౌండప్ చేసిన రౌడీలను చితకొట్టిన వైనంలో పూర్తిగా కొత్త నరేష్ ని తెరపై ఆవిష్కరించాడు. గత సినిమాల్లో నరేష్ ఫైట్లు చేసిన సందర్భాలున్నాయి. కానీ 'ఉగ్రం'లో ఉగ్రరూపమే దాల్చాడు. ప్రత్యర్థులపై బుల్లెట్ల వర్షం.. పవర్ ఫుల్ డైలాగులు..అందులో బీఫ్ సౌండింగ్ వేయాల్సిన డైలుగులు కూడా నరేష్ నోట పలికాడు. . 'నాది కాని రోజు కూడా నేను ఇలాగా నిలబడతా' లాంటి డైలాగులు నరేష్ పాత్ర తీరును హైలైట్ చేస్తున్నాయి. కుటుంబ అనుబంధాలున్న పోలీస్ గానూ కనిపిస్తున్నాడు. అవసరం మేర రొమాంటిక్ టచప్ ఇచ్చారు. మొత్తంగా టీజర్ ఆద్యంతం నరేష్ పాత్రని హైలైట్ చేస్తుంది. స్టైలిష్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. ఈ చిత్రానికి శ్రీ చరణ్ పాకాల సంగీతాన్ని అందిస్తున్నారు. సాహు గారపాటి హరీష్ పెద్ది కలిసి ఈ సినిమాన్ని ÷న్ స్క్రీన్స్ బ్యానర్ మీద ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. అన్ని పనులు పూర్తి చేసి ఏప్రిల్ 14న రిలీజ్ చేస్తున్నారు.



# అప్పుడే ఇంతగా కసరత్తు ఎందుకో..?



## సమంతకు అభిమానుల ప్రశ్న

ఈ మధ్యే మయోసైటిస్ నుంచి కోలుకున్న సమంత.. అప్పుడే ట్రైనింగ్ మొదలు పెట్టింది. ఎంతలా అంటే పొద్దున్నే ఎముకలు కొరికే చలిలో నడిరోడ్డు మీద చెమటలు పట్టేలా కష్టపడుతుంది సమంత. ప్రస్తుతం ఈమె హైదరాబాద్ కంటే ముంబైలోనే ఎక్కువగా ఉంటుంది. అక్కడే వరుణ్ ధావన్‌తో కలిసి సిటాడెల్ అనే వెబ్ సిరీస్ చేస్తుంది. రాజ్ డికే తెరకెక్కిస్తున్న ఈ సీరీస్‌పై చాలా ఆశలు పెట్టుకుంది సామ్. చేతినిండా అవకాశాలున్నాయి.. చెప్పలేనంత క్రేజ్ ఉంది.. ఇలాంటి సమయంలోనూ ఇంత కష్టపడాల్సిన అవసరం ఏమొచ్చిందని సమంతను చూసి అభిమానులు అడుగుతున్నారు. అసలే ఈ మధ్య ఆరోగ్యం కూడా బాగోలేదు కదా అని అడుగుతున్నారు ఫ్యాన్స్. హాలీవుడ్‌లో సూపర్ హిట్టైన సిటాడెల్‌కు ఇండియన్ వర్షన్ ఇది. ఇందులో హీరోయిన్ కూడా చాలా యాక్షన్ సీక్వెన్సులు చేయాల్సి ఉంది. అందుకే దీనికోసం తనను తాను మార్చుకుంటుంది.. మలుచుకుంటుంది సమంత. ఫ్యామిలీమ్యాన్ 2లోనే అదిరిపోయే స్టంట్స్ చేసిన సామ్.. ఇప్పుడు మరింత రెచ్చిపోతుంది. ఈ మధ్యే మయోసైటిస్ నుంచి కోలుకున్న సమంత.. అప్పుడే రెస్ట్ లేకుండా చేస్తున్న ఈ ప్రాక్టీస్ సెషన్ చూసి అభిమానులు షాక్ అవుతున్నారు. జాగ్రత్త సమంత అంటూ సలహాలు ఇస్తున్నారు. పొద్దున్నే ఈ యాక్షన్ సీన్స్ ప్రాక్టీస్ హాలీవుడ్ స్టంట్ కొరియోగ్రాఫర్ యూనిక్ బెన్ ఆధ్వర్యంలో చేస్తుంది సమంత. ఈ శిక్షణ తీసుకుంటున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఇది చూసిన తర్వాత నెటిజన్లు సమంతపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఫోకస్ అంటే ఇలా ఉండాలంటూ మెచ్చుకుంటున్నారు. ఓ వైపు ఇమ్యూనిటీ డిజార్డర్‌తో బాధ పెడుతున్నా కెరీర్ కోసం ఇంతగా కష్టపడుతున్నావ్ కదా అంటూ నెత్తిన పెట్టుకుంటున్నారు. సిటాడెల్ వెబ్ సిరీస్‌తో పాటు తెలుగులో ఖుషీ సినిమాకు డేట్స్ ఇచ్చింది సమంత. ఆర్నెల్లుగా సమంత కోసమే విజయ్ దేవరకొండ అండ్ టీమ్ ఎదురుచూస్తోంది. ఈ క్రమంలోనే మార్చి 1వ తేదీ నుంచి సమంత రెగ్యులర్ షూటింగ్‌లో పాల్గొంటుందని తెలుస్తోంది. ఇక సమంత ప్రధాన పాత్రలో నటించిన శాకుంతలం సినిమా ఏప్రిల్ 14న విడుదల కానుంది. మొత్తానికి వరసగా సినిమాలు, వెబ్ సిరీస్‌లతో ప్రేక్షకుల ముందుకు వస్తూ.. తన క్రేజ్ ఇంకా పెంచుకుంటుంది ఈ ముద్దుగుమ్మ. మరి ఈమె కష్టానికి తగిన ప్రతిఫలం వస్తుందో లేదో చూడాలి.

# ఆస్కార్ దక్కకున్నా.. నేషనల్ అవార్డు దక్కేనా?

## ఎన్టీఆర్ అభిమానుల్లో ఆతురత

జక్కన్న ఆర్‌ఆర్‌ఆర్ కారణంగా యంగ్ టైగర్ ఎన్టీఆర్ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ వరల్డ్ వైడ్ గా పాపులారిటీని సొంతం చేసుకున్నారు. యంగ్ టైగర్ ఎన్టీఆర్ కు ఉత్తమ నటుడిగా అస్కార్ గ్యారంటీ అనే వార్తలు వినిపించాయి. 'కొమురం భీముడో' సాంగ్ కు సంబంధించిన సీన్ లో



ఎన్టీఆర్ ప్రదర్శించిన నటనకు గానూ తనకు ఆస్కార్ గ్యారెంటీ అని అంతా భావించారు.కానీ ఎన్టీఆర్ కనీసం ఆస్కార్ బరిలో నామినేషన్ ని సాధించలేకపోయాడు. దీంతో ఎన్టీఆర్ అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఎంతో ఆశగా ఎదురు చూసిన ఆస్కార్ అవకాశం చేజారిందే అంటూ నిట్టూర్చారు. ఎన్టీఆర్ అభిమానుల దృష్టి ఇప్పుడు నేషనల్ అవార్డ్ పై పడింది. ఇప్పుడు అభిమానుల్లో ఈ అంశంపై జోరుగా చర్చ జరుగుతోంది.'కొమురం భీముడో' పాటకు ముందు పాట సమయంలో ఎన్టీఆర్ పలికించిన హావ భావాలు ప్రతీ ఒక్కరినీ అబ్బుర పరిచిన విషయం తెలిసిందే. ఈ సన్నివేశాలే ఎన్టీఆర్ కు నేషనల్ అవార్డ్ ని తెచ్చి పెడతాయని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయినా కన్నడ హీరో విషయంలో మాత్రం అభిమానులు భయపడుతున్నారట. ఆ కన్నడ హీరో మరెవరో కాదు రిషబ్ శెట్టి. 'కాంతార' మూవీలోని చివరి 20 నిమిషాల్లో రిషబ్ శెట్టి ప్రదర్శించిన నటన ప్రతీ ఒక్కరికి గూస్ బంప్స్ ని తెప్పించి అబ్బుర పరిచింది. రీసెంట్ గా ముంబాయిలో దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుల వేడుక జరిగింది. ఇందులో రిషబ్ మోస్ట్ ప్రామిసింగ్ యాక్టర్ గా 'కాంతార' మూవీకి గానూ అవార్డుని దక్కించుకున్నాడు. ఈ



సందర్భంగా బాలీవుడ్ క్రిటిక్స్ కొంత మంది రిషబ్ పై ప్రశంసల వర్షం కురిపించడమే కాకుండా రిషబ్ కు 2022 కు గానూ ఉత్తమ నటుడిగా పలు అవార్డులు దక్కాలంటూ కోరుకున్నారట. ఈ నేపథ్యంలోనే రిషబ్ కు పెరుగుతున్న ఆదరణ జాతీయ స్థాయిలో అతన్ని రికమెండ్ చేస్తున్న తీరు ఇప్పుడు ఎన్టీఆర్ ఫ్యాన్స్‌ని కలవరానికి గురిచేస్తున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఆర్‌ఆర్‌ఆర్ కంటె కేంద్ర ప్రభుత్వం 'కాంతార'కే అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టుగా సంకేతాలు అందుతుండటం ఆస్కార్‌కు ఆర్‌ఆర్‌ఆర్ ని రికమెండ్ చేయకపోవడంతో ఎన్టీఆర్ కు నేషనల్ అవార్డ్ కష్టమనే సంకేతాలు వినిపిస్తున్నాయి.

# మారుతితో ప్రభాస్ సినిమా



## శరవేగంగా షూటింగ్‌కు ప్లాన్

మారుతి దర్శకత్వంలో ప్రభాస్ సినిమా షూటింగ్ ప్రస్తుతం జరుగుతుంది. కంప్లీట్ గా ఓ ప్యాలస్ బ్యాక్ డ్రాప్ లోనే ఈ మూవీ కథాంశం ఉంటుందని ఇప్పటికే క్లారిటీ వచ్చింది. ఇక ఇప్పటి వరకు ఈ మూవీకి సంబందించిన రెండు షెడ్యూల్స్ చేసినట్లు గా సమాచారం. ఇక గురువారం నుంచి మరో నెక్స్ షెడ్యూల్ ని ప్లాన్ చేస్తున్నారు. ఈ షూటింగ్ షెడ్యూల్ లో ప్రభాస్ పాల్గొంటాడని తెలుస్తుంది. ముఖ్యంగా ప్రభాస్ హీరోయిన్ మాళవిక మోహనన్ కాంబినేషన్ లో సన్నివేశాలని ఈ షెడ్యూల్ లో పూర్తిచేయడానికి దర్శకుడు మారుతి సిద్ధమైనట్లు తెలుస్తుంది. ఇక సోషల్ మీడియాలో దీనికి సంబందించిన అప్డేట్ ప్రస్తుతం వైరల్ గా మారింది. ఇదిలా ఉంటే ఈ మూవీ కోసం ప్రభాస్ చాలా తక్కువ కాల్స్ షీట్స్ ఇచ్చినట్లు తెలుస్తుంది. అయితే దీనికి పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ఎక్కువగా ఉంటుందని సమాచారం. ఇదిలా ఉంటే ఈ సినిమాలో మాళవిక మోహనన్ తో పాటు ఆషికా రంగనాథ్ నిధి అగర్వాల్ కూడా హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇక ఈ సినిమాలో కూడా మారుతి దెయ్యంతో భయపెట్టి ప్రేక్షకులని నవ్వించే ప్రయత్నం చేయబోతున్నట్లుగా తెలుస్తుంది. ఇక ప్రభాస్ ఈ సినిమాలో ఎలాంటి పాత్రలో కనిపించబోతున్నాడు అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. అయితే వరుసగా యాక్షన్ సినిమాలు చేస్తున్న ప్రభాస్ రిఫ్రెష్ కోసం ఈ మూవీని ఒప్పుకున్నట్లు తెలుస్తుంది. దీనికోసం రెమ్యునరేషన్ కూడా ప్రభాస్ తీసుకోలేదని సినిమా రిలీజ్ తర్వాత వచ్చిన లాభాల్లో వాటా మాత్రం తీసుకోవడానికి ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం.ఈ నేపథ్యంలో వంద కోట్లతో ఈ మూవీని కంప్లీట్ చేయాలని నిర్మాత ఎ÷–లానింగ్ వేసుకున్నట్లు తెలుస్తుంది. ఇక వచ్చే ఏడాది సమ్మర్ కానుకగా ఈ సినిమాని రిలీజ్ చేసే ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తుంది. ఈ ఏడాదిలో ఆదిపురుష్ సలార్ సినిమాలు రిలీజ్ అవుతాయి. వచ్చే ఏడాది పండగకి ప్రాజెక్ట్ కె రిలీజ్ అవుతుంది. మరో మూడు నెలల తర్వాత సమ్మర్ కానుకగా మారుతి సినిమా రిలీజ్ అవుతుందని తెలుస్తుంది.



# మార్చి 12న ఆస్కార్ ఈవెంట్

## ఇప్పటికే యూఎస్ చేరుకున్న చెర్రీ

రామ్ చరణ్, ఎన్టీఆర్ హీరోలుగా రాజమౌళి తెరకెక్కించిన 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రం బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఎన్నో అవార్డులను అందుకుంటోంది. ఇప్పటికే గోల్డెన్ గ్లోబ్ అవార్డును కూడా అందుకున్న ఈ చిత్రం.. ఆస్కార్‌కు కూడా నామినేట్ అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మార్చి 12న లాస్ ఏంజెల్స్‌లో జరగనున్న ఆస్కార్ ఈవెంట్ కోసం టీమ్ అంతా అమెరికా వెళ్లనున్నారు. ఇందుకోసం తాజాగా రామ్ చరణ్ యూఎస్ చేరుకున్నాడు. నిజానికి ఈ వేడుకకు ఇంకా ఇరవై రోజుల సమయం ఉంది. అయితే అంతకంటే ముందు రామ్ చరణ్‌కు మరో అరుదైన గౌరవం దక్కింది. ప్రతిష్టాత్మకమైన హాలీవుడ్ క్రిటిక్స్ అసోసియేషన్ ఫిల్మ్ అవార్డ్సుకు చరణ్ ప్రెజెంటర్‌గా వ్యవహరించనున్నాడు. ఇందుకోసం 'హెచ్.సి.ఎ' సంస్థ తనను ఆహ్వానించింది. ఈనెల 24న ఈ అవార్డుల ప్రదానోత్సవం జరగనుంది. విజేతల్లో ఒకరికి రామ్ చరణ్ చేతులమీదుగా అవార్డును అందించనున్నాడు. 'ఆర్‌ఆర్‌ఆర్' సినిమా కూడా 'హెచ్.సి.ఎ' అవార్డుల్లో బెస్ట్ ఫిల్మ్, బెస్ట్ డైరెక్షన్, బెస్ట్ యాక్షన్ ఫిల్మ్, ఇంటర్నేషనల్ ఫిల్మ్ అనే నాలుగు కేటగిరిల్లో నామినేట్ అయింది. ఇక బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో ఆస్కార్‌కు నామినేట్ అయిన 'నాటు నాటు' పాటకు అవార్డు రావాలని ఇండియన్ సినీ లవర్స్ అంతా కోరుకుంటున్నారు.

# పవన్ కళ్యాణ్‌తో సాయిధరమ్ తేజ్

## వినోదయసిత్తం రీమేక్ షూట్



మెగా ఫ్యాన్స్ ఎప్పట్నుంచో ఎదురుచూస్తున్న మల్టీస్టారర్ మొదలైంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, మెగా మేనల్లుడు సాయిధరమ్ తేజ్ ప్రధాన పాత్రల్లో ఓ మల్టీస్టారర్ మొదలైంది. వినోదయ సిత్తం అనే చిత్రానికి రీమేక్‌గా వస్తున్న ఈ సినిమా షూటింగ్ బుధవారం హైదరాబాద్‌లో లాంఛనంగా ప్రారంభమైంది. దీనికి సంబంధించిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పవన్ కళ్యాణ్, సాయిధరమ్ తేజూ కలిసి నటిస్తున్న ఈ సినిమా వినోదయ సిత్తం అనే తమిళ సినిమాకు రీమేక్‌గా వస్తుంది. ప్రముఖ దర్శకుడు నటుడు సముద్రఖని స్వీయ దర్శకత్వంలో ఈ సినిమాను తమిళంలో నిర్మించాడు. ఇప్పుడు తెలుగు రీమేక్ వర్షన్‌కు కూడా ఆయనే దర్శకత్వం వహిస్తున్నాడు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, జీస్టూడియోస్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఈ సినిమాకు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ డైలాగులు అందిస్తున్నట్లు టాక్. కాగా, ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్‌ను హైదరాబాద్‌లో మొదలుపెట్టారు. ఈ సినిమా ప్రారంభోత్సవంలో మామాఅల్లుళ్లు ఇద్దరూ బ్లాక్ డ్రెస్‌లో మెరిసిపోయారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com